18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 28 ఫిబ్రవరి 2025 | పేజీలు 14

# ముగిసిన అఖండ భజన..

### భక్తులతో కిటకిటలాడిన ప్రశాంతి నిలయం



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన అఖండ భజన వైభవంగా జరిగింది. ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో శ్రీ సత్య సాయి మహా సమాధి చెంతన బుధవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన అఖండ భజన గురువారం ఉదయం 6 గంటలకు ముగిసింది. బుధవారం సాయంత్రం అఖండ భజనకు ముందు శివుడికి రుద్రాభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలు, సుగంధ ద్రవ్యాలతో పాటు విభూతి లతో శివుడికి అభిషేకం నిర్వహించారు. రుద్రాభిషేకం తిలకించడానికి దేశ విదేశాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ప్రశాంతి నిలయం లోని సాయి కుల్వంత్ సభ మందిరంతో పాటు పూర్ణచంద్ర ఆడిటోరియం, వెలుపల ప్రాంతాలు భక్తులతో నిండిపోయాయి. మహా రుద్రాభిషేకం అనంతరం బుధవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన అఖండ భజన

02



# చర్యలు శూన్యం

## ఎవరి వాటా వారిదే..

- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారి
- పెన్షన్ల వెరిఫికేషన్ వ్యవహారంలో నోరు మెదపని ఉన్నతాధికారులు
- జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైన పట్టించుకోని ఉన్నతాధికారి

**జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న పెన్షన్ల రీ వెరిఫికేషన్ వ్యవహారంలో గురువారం నేటి దినపత్రిక సూర్యలో వెరిఫికేషన్ మాటున వ్యాపారం అనే శీర్షికన ప్రచురితమైన కథనం నేపథ్యంలో ఉన్నతాధికారులు కనీస చర్యలు తీసుకోక పోవడం పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అంశంలో ఎవరి వాటా వారికి అత్యంత సులువుగా అందు తున్న నేపథ్యంలోనే వారు నోరు మెదపకుండా ఆరోపణలు వచ్చిన ఉద్యోగులను సైతం గురువారం కొనసాగించి తమ అవినీతి అక్రమాలకు ఆజ్యం పోస్తూ వ్యవహారాన్ని నడిపించారు.**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**




జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన రీ వరిఫికేషన్ మాటున వ్యాపారం అనే కథనంతో కనీసం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై వికలాంగులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఇందులో పూర్తిస్థాయిలో వాటా ఉండడంతోనే వారు నోరు మెదపకుండా ఉన్నారని విమర్శిస్తున్నారు.

02



## పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ టి.ఎస్ చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్హెచ్ 342 , ఎన్హెచ్ 716 జి,జాతీయ రహదారుల భూ సేకరణకు సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూమి లబ్ధిదారులకు నష్టపరి హారం చెల్లింపు వివరాలను అడిగి

03



## భూ రీ సర్వే వేగవంతం చేయాలి

### జాయింట్ కలెక్టర్

**గుత్తి, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో భూ రీ సర్వే వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ ఆధికారులను అదేశించారు. గురువారం మండలంలోని శ్రీపురం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. భూ రికార్డులు తనిఖీ చేశారు. రైతుల సమక్షంలోనే పారదర్శకంగా సర్వే చేపట్టా లని సూచించారు. సర్వే సమయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.ఓబులేసు, డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ శ్రీలత, మండల సర్వేయర్, వీఆర్వోలు సురేంద్ర, బాలరాజు, రఫీ, పవన్ తో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రాంత సాంప్రదాయ పోటీలు

# ఎప్పటికీ మరువకూడదు

### రాతిదూలం లాగుడు పోటీల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత

- **బి.యాలేరు గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు**
- **పరిటాల రవీంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో రాతి దూలం లాగుడు పోటీలు**
- **విజేతలకు ట్రస్టు తరుపున నగదు బహుమతులు**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత సాంప్రదాయ పోటీలు ఇటీవల కాలంలో కనుమరుగవుతున్నాయని.. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు తరుపున శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరయ్యారు. ముందుగా గ్రామస్థులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత రాతిదూలం లాగుడు పోటీలను వీక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఎడ్లు రాతి దూలాన్ని లాగుతుండగా ఈలలు, కేకలు వేస్తూ అక్కడున్న వారు ఉత్సాహపరిచారు. ఈ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే సునీత బహుమతులు ప్రధానం చేశారు. తోపుదుర్తి చెన్నప్ప ఎడ్లకు మొదటి బహుమతిగా రూ. 50వేలు, గార్లదిన్నె రామాంజనేయులు

03



### వైభవంగా శ్రీ సిద్ధేశ్వర స్వామి

# రథోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద ముష్టూర్ గ్రామంలో వెలసిన అతి పురాతన శ్రీ సిద్దేశ్వర స్వామి వారి రథోత్సవం మాఘ బహుళ చతుర్దశి గురువారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవదాయ ధర్మదాయ శాఖ సమూహ ఆలయ కార్యనిర్వాహణ అధికారి అంగజాల కృష్ణయ్య ఆదేశాల మేరకు, గ్రామ సర్పంచ్ నెట్టెం సరస్వతి, గ్రామ పెద్దల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు కరణం రామ్మూర్తి ఉదయం శ్రీ పార్వతీ సమేత సిద్దేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి రథంపై ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆనవాయితీ ప్రకారం శాస్త్రోక్తంగా ఆలయ ప్రాంగణం వద్ద మడుగు తేరు లాగారు. తదుపరి

02

## శిరిడిసాయిబాబాకు ప్రత్యేక పూజలు

**భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ చైర్మన్ భారతి ..**



**కూడేరు మేజర్ న్యూస్ :** స్థానికము కూడేరు మండల కేంద్రంలోని శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయము నందు మాఘ మాసం నెల ఆఖరి గురువారం కావడంతో ఆలయ కమిటీ చైర్మన్ తుపాకుల భారతి ప్రత్యేక ఏర్పాట్లు భక్తులకు చేశారు, శ్రీ షిరిడి సాయిబాబా కు ప్రత్యేక పూజలు అభిషేకాలతో సాయిబాబాను సర్వంగసుద్దరంగా భక్తులకు కనువిందుగా బాబాను అలంకరించి,వివిధ రకాల పుష్పాలతో షిరిడి సాయిబాబాను అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శనం గావించారు, ఈ సందర్భంగా సాయిబాబాను దర్శించుకోవడానికి భారీగా తరలివచ్చారు, స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదములు, అన్నదాన కార్యక్రమంఆలయ కమిటీ చైర్మన్ తుపాకుల భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు..

## ముగిసిన అఖండ భజన..

▸▸ మొదటి పేజీ తరువాయి

12 గంటలపాటు జరిగింది. వేల సంఖ్యలో భక్తులు అఖండ భజనలో పాల్గొన్నారు. గురువారం ఉదయం అఖండ భజన ముగిసిన వెంటనే భక్తులకు ట్రస్ట్ వర్గాలు ప్రసాదాన్ని అందజేశాయి. ఈనెల 14 నుంచి 25 వరకు సాయి కుల్వంత్ సభ మందిరంలో అతిరుద్ర మహా యజ్ఞం జరగగా, 26వ తేదీ జరిగిన మహాశివరాత్రికి భక్తులు పోటెత్తారు. ప్రశాంతి నిలయం లోని పరిసర ప్రాంతాలు భక్తులతో నిండిపోయాయి. దాదాపు 15 సంవత్సరాల తర్వాత మహాశివరాత్రికి ఈ ఏడాది పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేయడంతో పుట్టపర్తి పట్టణం భక్తులతో కిటకిటలాడింది.

## ఇళ్లను క్రమబద్ధీకరించుకోండి - తహసిల్దార్ షర్మిల



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అనుమతులు లేకుండా అభ్యంతరం లేని స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న పేదలు వాటిని క్రమబద్ధీకరించుకోవచ్చునని తహసిల్దార్ షర్మిల తెలిపారు. ప్రభుత్వం ఇటీవలే జీవో నంబర్ 30ని విడుదల చేసిందన్నారు. 2019 ముందు అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాలలో ఇల్లు నిర్మించుకున్న వారందరికీ క్రమబద్ధీకరిస్తున్నట్లు తహసిల్దార్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలలో 150 చదరపు గజాలలో ఇల్లు నిర్మించుకొని ఉంటే ఉచితంగానే క్రమబద్ధీకరిస్తామని, 151 నుంచి 300 చదరపు గజాలు ఉంటే స్థలం విలువలో 15 శాతం, 301 నుంచి 450 చదరపు గజాలు ఉంటే స్థలం విలువలో వంద శాతం చెల్లిస్తే క్రమబద్ధీకరిస్తామని తెలిపారు. రెండేళ్లు పూర్తయితే ఇళ్లపై యజమాని హక్కులు వస్తాయని తహసిల్దార్ షర్మిల పేర్కొన్నారు.

## వైభవంగా ఆమిద్యాల రామలింగేశ్వర స్వామి రథోత్సవం

**హాజరైన ఉరవకొండ గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వామి, పాల్తూరు మఠం కళ్లిహెూళ చెన్న వీర శివాచార్య**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం గురువారం వైభవంగా, భక్తిశ్రద్ధలతో, వేడుకగా, నేత్రానంద భరితంగా సాగింది. సాయంత్రం గ్రామ పెద్దల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు రామప్ప శ్రీ పార్వతి పరమేశ్వరుల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి మహారథం వద్దకు చేర్చారు. అక్కడ రథం వద్ద ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఉరవకొండ గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వామి, కళ్లిహెూళ మఠం పీఠాధిపతులు పాల్తూరు చెన్న వీర శివాచార్య చేతుల మీదుగా శ్రీ పార్వతి పరమేశ్వరుల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మహారథం పై అధిష్టింప చేశారు. తదుపరి వందలాదిమంది భక్తజన సందోహం నడుమ శ్రీ రామలింగేశ్వర స్వామి రథాన్ని ఆలయము నుంచి పురవీధుల వెంబడి లాగారు రథాన్ని పురవీధుల వెంబడి బస్టాండ్ వరకు లాగి తిరిగి ఆలయం వద్దకు చేర్చారు. వందలాది భక్తులు రథం పైకి అరటిపళ్ళు విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవం వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణం రాత్రి రంగురంగుల విద్యుత్ దీపాలతో నూతన శోభను సంతరించుకుంది.పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరి శ్రీరామలింగేశ్వర స్వామి మూలమూర్తికి విశేష పూజలు నిర్వహించారు. అంతకు మునుపు ఉదయాన్నే ఆనవాయితీగా మడుగుతేరు లాగారు. ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది ఆదేశాల మేరకు ఎస్సై జనార్ధన్ నాయుడు తన సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవచైతన్యంతో చైతన్య పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం హౌసింగ్ బోర్డు కాలనీ శ్రీ చైతన్య బాలిక రెసిడెన్షియల్ పాఠశాలలో సైన్స్ ఎక్స్పో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ.జీ.ఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ఆరంభించి విద్యార్థులను ఉద్దేశించి సాంకేతిక, వైజ్ఞానికాంశాల పట్ల విద్యార్థి దశనుంచే ఎక్కువ మక్కువ చూపించాలని, భవిష్యత్ జాతి రత్నాలై వెలుగొందాలని హితవు పలికారు. నాడు శాస్త్ర సాంకేతిక రంగాల ప్రాధాన్యత మానవ మనుగడకు ప్రధాన భూమికలని సూచించారు. విద్యార్థులలోని సృజనాత్మకతను పెంపొందించే దిశగా ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని,అంతేకాక విద్యార్థులు కూడా వైజ్ఞానిక ప్రదర్శనలో తమ వంతు అంతర్లీనమై కొత్త విషయాలను, అంశాలను కనుగొనుటకు నాంది పలికే దిశగా కొనసాగుతుంది. 200 రకాల వైజ్ఞానిక నమూనాలు ప్రదర్శించిన తీరు చిన్నారులవాటిని వివరించిన తీరు చూపరులను అబ్బురపరిచాయి. కొన్ని నమూనాలు ప్రకృతిలో ప్రతి వనరులు విలువైనది, ప్రకృతిని కాపాడుతూ సాంకేతికమైన వైజ్ఞానిక అంశాలు నేర్వాలని చిన్నారులు సూచించిన తీరు అమోఘం. ముఖ్యంగా రాయలసీమలో నీటి కొరత ఎక్కువగా ఉన్న నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని బిందు సైద్యం నమూనా అందరినీ ఆకట్టుకుంది. ప్రతి నీటి బొట్టు భావితరానికి ఆయుష్షు అంటూ వివిధ అంశాలను సంబంధించిన స్లొగన్స్ మిక్కిలి ఉత్సాహాన్ని కలిగించింది. కార్యక్రమంలో భాగంగా డ్రిప్ ఇరిగేషన్ ,ఆక్వాకల్చర్, వన సంరక్షణ నీరు–మీరు, వ్యవసాయంలో ఆధునికత పద్ధతులు ,గ్లోబల్ వార్మింగ్, ట్రాఫిక్ నియంత్రణ ,పీడనంతో యంత్రాలు కదలికలు, పెరిస్కోప్ ఉపయోగాలు, గాలి మరల అవశ్యకత ,వాటర్ అలారం ,మొదలగు నమూనాలతో పాఠశాల ప్రాంగణం విద్యార్థులు చూపరులతో మమేకమై పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో వివిధ వైజ్ఞానిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులతో మొదటి, రెండవ, మూడవ బహుమతులతో పాటు పాల్గొన్న విద్యార్థులకి ఏ. జి.ఎం సుబ్బారెడ్డి చేతులమీదుగా బహుమతులు ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సమీనా ఖాన్, జోనల్ కోఆర్డినేటర్ రాధాకృష్ణ ,డీన్ సత్యనారాయణ, సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రమోహన్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# చర్యలు శూన్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

**వికలాంగుల వెరిఫికేషన్కు డబ్బులు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రివెరిఫికేషన్ వ్యవహారాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో దానిని ఆసరాగా చేసుకొని డిసిహెచ్ఎస్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఈఎన్టీ టెక్నీషియన్లు ఏకంగా పెన్షన్ లబ్ధిదారులకు ఫోన్ ద్వారా సంప్రదించి మీకు పెన్షన్ రావాలంటే తమకు 20వేల రూపాయలను అందించాలని యదేచ్చగా అడిగినప్పటికీ ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్న వైనంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత టెక్నీషియన్లపై చర్యలు తీసుకోవాలని వారిని విధులనుంచి సస్పెండ్ చేయాలని వికలాంగులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశం తీవ్ర దుమారం రేపిన నేపథ్యంలో కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఎవరి వాటా వారిదే..**

రీ వెరిఫికేషన్ వ్యవహారం తీవ్ర దుమారం రేపిన నేపథ్యంలో పెద్ద ఎత్తున వేలకు వేలు లబ్ధిదారుల నుంచి డిమాండ్ చేసిన ఉద్యోగులను కనీసం చర్యలు కూడా తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి సంబంధించి ఉన్నతాధికారులకు కూడా అందులో పూర్తి స్థాయిలో వాటా ఉండడంతో వారు కనీస చర్యలు కూడా తీసుకోలేదని అందుకోసమే వారు వారికి మద్దతుగా నిలిచారని తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు సంబంధించి సంబంధిత ఉద్యోగులను కనీసం విధులనుంచి తొలగించడం కానీ ఇతర అంశాలను ఆధారంగా చేసుకుని వారిపై చర్యలు తీసుకోకుండా ముభావంగా వ్యవహరించడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటికి సంబంధించి ఎవరికి వాటా పూర్తిస్థాయిలో అందుతున్న నేపథ్యంలోనే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు.

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారి**

రాష్ట్ర ప్రభుత్వం అనర్హుల్గా ఉన్న వారిని పెన్షన్ల లబ్ధిదారుల నుంచి తొలగించేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వెరిఫికేషన్ వ్యవహారం అవినీతి మయంగా మారడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తిన ఉన్నతాధికారి మాత్రం చోద్యం చూస్తున్నారు. వారి వ్యవహారం పై కూడా అనేక అనుమానాలు వ్యక్తం అవతున్నాయి. వారు ఇందులో భాగస్వాములుగా ఉండి వారి వెనక నుండి ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. ఇలాంటి దౌర్భాగ్యమైన కార్యక్రమానికి తెరలేపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వికలాంగులు సిద్ధమయ్యారు.

## వైభవంగా శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి

సాయంత్రం ఐదు గంటలకు బలిహరణం సమర్పించి, నిర్దేశిత సమయానికి భక్తజన సందోహం నడుమ శ్రీ సిద్దేశ్వర స్వామి రథాన్ని ఆలయము చుట్టూ లాగి, తిరిగి యధా స్థానానికి చేర్చారు. వందలాదిగా భక్తజనం రథం పైకి అరటి పళ్ళు విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణం రెండు రోజులపాటు రాత్రి రంగురంగుల విద్యుత్ దీపాలతో నూతన శోభనం సంతరించుకుంది. రథోత్సవం సందర్భంగా ఉదయం నుంచి రాత్రి వరకు వందలాదిగా భక్తులు ఆలయ సన్నిధికి చేరి శ్రీ సిద్దేశ్వర స్వామి వారికి శిష్ట పూజలు నిర్వహించారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని బుధవారం రాత్రి శ్రీ పార్వతి సిద్దేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు. ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది ఆదేశాల మేరకు ఎస్ఐ జనార్ధన్ నాయుడు పోలీస్ సిబ్బందితో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్ద ముష్టూర్ నెట్టెం ప్రసాద్, నెట్టెం సుభాష్ చంద్రబోస్, జయచంద్ర, రామకృష్ణ, గోపాల్ , పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలికను గంటలో వెతికి తల్లి తండ్రికి అప్పగించిన అనంతపురం వన్ టౌన్ పోలీసులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన కూతురు స్కూల్ నందు కనిపించడం లేదని అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి వచ్చి సుమారు మధ్యాహ్నం 12:30 గంటలకు ఫిర్యాదు చేయగా వెంటనే సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ స్పందించి ఎస్ఐ శ్రీనివాస్ మరియు సిబ్బందిని టీములుగా విభజించి వెతికించి తప్పిపోయిన తొమ్మిది సంవత్సరముల బాలికను తల్లిదండ్రులకి అప్పగించారు. అందుకు తల్లి తండ్రి పోలీసు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహాశివరాత్రి సందర్భంగా మరుట్ల 3 కాలనీలో రాతిదూలం లాగుడు పోటీలు

**బహుమతులు ప్రధానం చేసిన సిఐ రాజు,**



**కూడేరు మేజర్ న్యూస్ :** స్థానిక కూడేరు మండల పరిధిలోని మరుట్లమూడవ కాలనీ నందు మహాశివరాత్రి జాగరణ పురస్కరించుకొని, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో శ్రీ చితంబర స్వామి రథోత్సవం సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సహాయసహకారంతో కూడేరు సిఐ రాజు ఆధ్వర్యంలో గురువారం రాత్రి దూలం లాగడ పోటీలు నిర్వహించారు ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైన రాతిదూలం లాగడ పోటీలు సిఐ రాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు, రాతిదూలం లాగడ పోటీలు తిలకించడానికి కూడేరు మండల వ్యాప్తంగా నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చారు, మొదటి బహుమతి 40 వేల రూపాయలు, రెండవ బహుమతి 30,000, మూడవ బహుమతి 20,000 నాలుగవ బహుమతి 10000 రూపాయలు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ప్రకటించారు, గెలుపొందిన వృషభలు, మొదటి బహుమతిగా కర్ణాటక బళ్లారి జిల్లా అయిన ఆంధ్రాల గ్రామం సిద్దేశ్వర స్వామి అనే రైతు 40 వేల రూపాయలు మొదటి బహుమతి వారి వృషభలు సాధించాయి రెండవ బహుమతి గడేకల్ మండలం ఎమ్మిగనూరు గ్రామ రైతు యల్లయ్య వృషభలు రెండవ బహుమతిగా 30,000, మూడవ బహుమతిగా కనగానపల్లి మండలం మద్దెల చెరువు చిన్న కొండయ్య వృషభలు 20వేల, నాలుగవ బహుమతి గడేకల్లు గ్రామం చాకలి దస్తగిరి వృషభాలు 10000 రూపాయలు నగుదును సొంతం చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కూడేరు సిఐ రాజు పాల్గొని గెలుపొందిన వృషభలు రైతులకు నగుదును ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో శ్రీ చిదంబర స్వామి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు మద్దానేశ్వర స్వామి రథోత్సవం



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలంలోని 74 ఉడేగోళం సమీపంలో వెలిసిన మహిమాన్వితుడు శ్రీ మద్దానేశ్వరస్వామి రథోత్సవం శుక్రవారం (నేడు) సాయంత్రం నిర్వహించ నున్నట్లు గ్రూపుదేవాలయాల కార్యనిర్వాహణాధికారి నరసింహారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు బసవరాజు మరియు కమిటీ సభ్యులు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం 27వ తేదీ ఉదయం 6.30 గంటలకు కళశస్థాపన, 7 గంటల నుండి గంగపూజ, గణపతి హోమం, నవగ్రహ హోమం, రుద్ర హోమం, వాస్తు శాంతి హోమం తో పాటు పూర్ణాహుతి హోమం, మహామంగళ హారతి నిర్వహించి, 12 గంటలకు అన్నసంతర్పణ గావించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మద్దానేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాల్గుణశుద్ధ పాఢ్యమి 28వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు స్వామి వారికి ప్రత్యేకపూజ, విశేషాలంకరణ చేయనున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు రథోత్సవానికి అలంకరణ చేసిన అనంతరం, సాయంత్రం 4.30 గంటలకు బ్రహ్మ రథోత్సవం జరుగుతుందని చెప్పారు. తదనంతరం ప్రసాదవినియోగం ఉంటుందని, కావున భక్తులు అశేషంగా హాజరై స్వామి వారి కృపను పొందాలని వారు కోరారు.

## పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

తెలుసుకున్నారు. అలాగే ప్రారంభమైన పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా మండలాల్లో జరిగిన పురోగతి, పెండింగ్ పనులపై ఆయా శాఖల అధికారులతో అడిగి తెలుసుకున్నారు. బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారి పల్లి గ్రామంలో అదనపు భూమి లభ్యతపై రెండు రోజులలో అదనపు భూమిని అందించడానికి భూమి లభ్యతను తనిఖీ చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కదిరి ఆర్డీవో శర్మ, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, ధర్మవరం ఆర్డీవో మహేష్ సంబంధిత శాఖ అధికారులు, చిలమత్తూరు, బుక్కపట్నం, గోరంట్ల, హిందూపురం తహసిల్దార్ లు పాల్గొన్నారు.

## ఆటో అదుపుతప్పి బోల్తా.. మహిళ మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని గుత్తి మండల పరిధిలో గురువారం ఉదయం ఆటో అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలో ఎల్లనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన సరస్వతి (45) అనే మహిళ నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందింది. తమ సమీప బంధువులు బుక్కరాయసముద్రం మండలంలోని కేకే అగ్రహారం గ్రామానికి చెందిన వారు బుధవారం కసాపురం లో జరిగే శివరాత్రి వేడుకలలో హాజరై గురువారం ఉదయం ఆటోలో బయలుదేరారు. గుత్తి సమీపంలోని జాతీయ రహదారిపై ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తాపడడంతో సరస్వతి అనే మహిళ తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆమెను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

## నాటు సారా నిర్మూలనపై అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం కార్యక్రమం ద్వారా నాటు సారా నిర్మూలన పై గ్రామస్తుల్లో విస్తృత అవగాహన పెంచుతున్నట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్ రవిచంద్ర తెలిపారు. మండల పరిధిలోని లత్తవరం తండా లో గురువారం నాటు సారా నిర్మూలన పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నాటు సారా తాగితే కలిగే అనర్థాలు, దాంతో ఆరోగ్యం పై కలిగే దుష్ప్రభావాలను తండావాసులకు వివరించారు. ప్రతి ఒక్కరూ నాటు సారాకు దూరంగా ఉండాలని సూచించారు. సారా తయారీదారులు, విక్రయాలు జరిపే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పాత నేరస్తులపైన ప్రత్యేక నిఘా ఉంచామని, మరలా నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో ఉండాలని దిశా నిర్దేశం చేశారు. నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటు సారా నిర్మూలనకు రెవెన్యూ, పోలీస్, గ్రామ పెద్దలు, యువత, మహిళలు తమ వంతు సహకారం అందించాలన్నారు. సారా తయారీదారులు, అలాంటి వారికి బెల్లం సరఫరా చేసే వారి వివరాలను తెలియజేయాలని, సమాచారం తెలిపిన గ్రామస్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్ రవిచంద్ర తెలిపారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి ఎక్సైజ్ సీఐ రవిచంద్ర నవోదయం పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై పోతులయ్య, వీఆర్వో షేక్షావలి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకోండి

### ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ ఆదేశాలు



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** సరిహద్దున ఉన్న కర్నాటక నుండి అక్రమంగా మద్యం తరలించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించొద్దని, కఠినంగా వ్యవహరించి, కేసులు నమోదుచేసి రిమాండ్ కు పంపండి అంటూ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య స్థానిక ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ మునిస్వామితో కలిసి గురువారం ఆయన డి.హీరేహాళ్ మండలం లోని ఓబుళాపురం చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే హీరేహాళ్ లోని బ్రాంది షాపులను తనిఖీ చేసి ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని, లూజు అమ్మకాలు చేయరాదని షాపు నిర్వాహకులను హెచ్చరించారు. అనంతరం రాయదుర్గం లోని ఎక్సైజ్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ మహేష్ కుమార్, ఎస్సై పవన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో పిడబ్ల్యుడి ఆఫీస్ కాంపౌండ్ గుత్తి రోడ్డు నందు గల ఏపీ స్కిల్ డెవలప్మెంట్ వారి సహకారంతో న్యాక్ సంస్థ వారు మార్చి నెల మొదటి వారంలో అనగా 05/03/2025 తేది నుండి శిక్షణ ప్రారంభం అవుతుంది. నిరుద్యోగ యువతీ యువకులకు పిఎంకెవివై 4.%వా% పథకం క్రింద ల్యాండ్ సర్వేయర్, ఎలక్ట్రిషన్ కోర్సు నందు 3నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్ తోపాటు ప్రముఖ కంపెనీల యందు ఉద్యోగ అవకాశం కల్పించబడును. **విధ్యార్హ త:** పది ఆపైన చదివిన వారందరూ అర్హులే ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది నెంబర్ లు ఎన్ఏసి స్టాఫ్ సుధాకర్ 7013858450, శ్రీనివాసులు 8555841466 లకు సంప్రదించగలరు.

## గుంతకల్లప్ప రథోత్సవం..
## చూసిన కన్నులదే భాగ్యం

### అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

### శివ నామస్మరణతో మారుమోగిన శివాలయం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** చూసినా కనులదే భాగ్యం అనిపించే అంత అంగారంగా వైభవంగా గుంతకల్ప రథోత్సవం కనుల పండుగగా గురువారం జరిగింది. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా గుంతకల్లు పట్టణంలోనే పాత గుంతకల్లు లోనే గుంతకల్లప్ప ఆలయం శివనామస్మరణతో మారు మోగింది. ముందుగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పూర్వకాలం నుండి పూజారి బసప్ప ఇంటి నుండి బాణం కొండతో స్వామివారి ఉత్సవ మూర్తులను మేళతాళల మధ్య తీసుకుని వచ్చి వ్రతంపై ఆలయ అర్చకులు కొలువ తీర్చారు. ఈ రథోత్సవాన్ని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్ములూరు నారాయణస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ రథోత్సవం పాత గుంతకల్లులోనే శివాలయం దగ్గర ఉన్నటువంటి ఊరు వాకిలి వరకు వెళ్లి తిరిగి దేవాలయ స్వామి వారి దేవాలయం వరకు వచ్చింది. ఇతర జిల్లాల నుంచి భక్తుల పెద్ద ఎత్తున వచ్చి స్వామివారి రథోత్సవాన్ని తిలకించారు. ఎటువంటి అవాంఛన్య సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం పై మంత్రి సవిత దిగ్భ్రాంతి



**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి**

**గాయపడిన మరో యువకుడికి మెరుగైన వైద్యమందించండి... ఏఆర్ ఆసుపత్రి వైద్యులకు మంత్రి ఆదేశం**

**ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించండి... పోలీసులకు మంత్రి సవిత ఆదేశం**

**రొద్దం, మేజర్ న్యూస్ :** కర్నాటక రోడ్డు ప్రమాదంలో రొద్దం మండలానికి ఇద్దరు యువకులు మృతి చెందడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రొద్దం మండలానికి చెందిన చరణ్(18), తిరుమలేష్ (20), భరత్ బుధవారం రాత్రి లేపాక్షి కి జబర్దస్త్ టీం ను చూడడానికి బైకులో వెళుతూ మార్గం మధ్యలో కర్నాటక రాష్ట్రానికి చెందిన దొమ్మితి మర్రి గ్రామం దగ్గర రోడ్డు ప్రమాదానికి గురవ్వడం బాధాకరమన్నారు. ఈ దుర్ఘటనలో చరణ్(18), తిరుమలేష్(20) దుర్మరణం పాలవ్వడంపై మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భరత్ కు మెరుగైన వైద్యమందించాలని హిందూపురంలోని ఏఆర్ ఆసుపత్రి వైద్యులకు ఫోన్ లో మంత్రి ఆదేశించారు. ప్రమాదానికి కారణమైన గుర్తు తెలియని వాహనం ఆచూకీ కనుగొని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు మంత్రి సవిత ఆదేశించారు.

## గ్రామీణ ప్రాంత సాంప్రదాయ పోటీలు ఎప్పటికీ మరువకూడదు

▸▸ మొదటి పేజీ తరువాయి



ఎడ్లకు 2వ బహుమతిగా రూ.40వేలు, కట్టకిందపల్లి ఆచారి ఎడ్లకు 3వ బహుమతిగా రూ. 30వేలు, సోమలదొడ్డి రామసుబ్బారెడ్డి ఎడ్లకు 4వ బహుమతిగా రూ.20 వేలు, ధర్మవరం రవీంద్రారెడ్డి ఎడ్లకు 5వ బహుమ తిగా రూ.10వేలు చొప్పున అందజేశారు. అలాగే పోటీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో పండుగ వచ్చిందంటే చాలా రకాలు పోటీలు, ఆటలు ఉండేవని ప్రస్తుతం అవన్నీ కనిపించడంలేదన్నారు. పల్లె సాంప్రదాయాన్ని చాలా మంది మర్చిపోతున్నారన్నారు. అందుకే రాతిదూలం లాగుడు పోటీలు, ఇతర వాటిని నిర్వహించేందుకు పరిటాల రవీంద్ర ట్రస్టు ముందుకొచ్చిందన్నారు. గ్రామస్థులు ఐక్యంగా పండుగులు, ఇలాంటి పోటీలు నిర్వహించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ధర్మవరపు బాలాజీ, టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, తెలుగు యువత నాయకులు బండి పరశురామ్‌తో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆవులన్న గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా అన్నదానం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆవులన్న గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో బుధవారం రాత్రి భజన కార్యక్రమం నిర్వహించి ఉదయం గ్రామంలోని భక్తులకు గ్రామ ప్రజలకు శివాలయం సమీపంలో గ్రామానికి చెందిన గోనుగుంట్ల శ్రీరాములు కుమారుడు డాక్టర్ గోనుగుంట్ల శ్రావణ్ కుమార్ వీరి ఆధ్వర్యంలో గురువారం ఉదయం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి మహాశివరాత్రి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని గోనుగుంట్ల శివయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల బాలసుబ్బయ్య, డి.రాజు, బి. అంజి, హెచ్. కుల్లాయి బి. రామాంజనేయులు, రామారావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హామీలను విస్మరించి... కక్షసాధింపు చర్యలపై కూటమి ప్రభుత్వం దృష్టి

**ప్రాథమిక విచారణ చేయకుండా పోసాని కృష్ణమురళి అరెస్ట్ అక్రమం**

**వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని.. కక్షసాధింపుల్లో మాత్రం సఫలం అవుతోందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి అన్నారు. సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్‌పై ఆయన స్పందించారు. గురువారం తన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. ఓ రాజకీయ పార్టీ కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కనీసం ప్రాథమిక విచారణ చేయడాకుండా రాత్రికి రాత్రే పోసానిని అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. 26వ తేదీ రాత్రి అరెస్ట్ చేసి నోటీసులో మాత్రం 27వ తేదీ రాత్రి అరెస్ట్ చేసినట్లు ఎలా పేర్కొంటారన్నారు. కూటమి ప్రభుత్వం తన కక్షసాధింపుల కోసం వ్యవస్థలను వాడుకుంటోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. పోలీసుల తీరుపై సాక్షాత్తూ హైకోర్టు మొట్టికాయలు వేస్తున్నా వారిలో మార్పు రాకపోవడం బాధాకరమని తెలిపారు. 9 నెలలుగా పాలనలో వైఫల్యం చెందుతున్న కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. కూటమిలోని పార్టీలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా తప్పుడు కేసులు నమోదు చేస్తూ.. ప్రశ్నించే గొంతులను అణగదొక్కుతూ కక్షసాధింపు చర్యలకు పరాకాష్టకు చేరుస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిమితం అవుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయని హెచ్చరించారు.

## లేపాక్షిలో ఘనంగా రథోత్సవం ..

**హర హర మహాదేవ శంభో శంకర ...భక్తులు నామస్మరణ**







లేపాక్షి , మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయ మహా శివరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ రమానంద స్వామి ఆధ్వర్యంలో గురు వారం ఘ నంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం జరిగిన శివపా ర్వతుల రథోత్స వాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. మొదట ఉత్సవ మూర్తులను ఆలయ ప్రాంగణం నుంచి ఊరేగింపుగా రథోత్సవం వరకు మేళ తాళాలతో తీసుకొని వచ్చి ఉత్సవ రథో త్సవం ప్రతిష్టించి ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ నరసింహమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానంద స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, లేపాక్షి గ్రామ వీధుల గుండా అంగరంగ వైభవంగా రథోత్సవం పై ఊరే గింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు కర్ణాటక, ఇతర తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చి శివనామ స్మరణతో మార్మ్రోగించారు. అందులోనూ ప్రత్యేక ఆకర్షణగా క నివి ని ఎరుగని రీతిలో రథోత్సవంను ప్రత్యేక మైన పూలతో అలంకరించి ఉత్సవమూర్తులను ఊరేగించారు. ఈ సందర్భంగా ఎటు వంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా డి.ఎస్.పి మహేష్ ఆధ్వర్యంలో భారీపోలీసు బందో బస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల నాయ కులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొని శివపార్వతుల ఆశీస్సులు పొందారు.

## శివపురం ఎస్సీ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య..!

**బోర్ వేసి మోటర్ బిగించిన ఆర్డీటీ సంస్థ...!**

**మోటార్ కి కరెంటు ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం..!**

**నిర్లక్ష్యం నీడలో విద్యుత్ ,సిక్స్ వే రోడ్డు అధికారులు...?**

**100 గజాల విద్యుత్ లైన్ కోసం 100 రోజుల నుండి నిరీక్షణ...!**



శింగనమల, మేజర్‌న్యూస్: శింగనమల మండలం చక్రాయపేట పంచాయతీ లోని శివపురం ఎస్సీ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొందని ఎస్సీ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తమకు తాగునీటి సమస్య ఉందని అధికారులకు,ప్రజా ప్రతినిధులకు ఎన్ని మార్లు చెప్పిన స్పందించకపోవడంతో చివరకు తాము ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థకు తెలిపడంతో స్పందించిన ఆర్డిటి స్వచ్ఛంద సేవ సంస్థ వారు ఎస్సీ కాలనీలో బోరు వేయించి మోటార్ బిగించడం జరిగిందని కాలనీ వాసులు మునెమ్మ, నందినేశ్వరి, పెద్దక్క, లక్ష్మిదేవి, మాధవి, శిరిషా, సీహాసిని, అంకాలమ్మ, సన్ననాగప్ప, చిన్న పెద్దన్న, బాలనాగన్న, చిన్న ఎర్రప్ప,చిన్న పుల్లన్న, ఎర్రనాగప్ప, లక్ష్మినారాయణ తెలిపారు. అయితే విద్యుత్ అధికారులపై సిక్స్ వే రోడ్డు కాంట్రాక్టర్ అధికారులు సిక్స్ వే రోడ్డు కాంట్రాక్టర్ పై విద్యుత్ అధికారులు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ మోటార్ కు విద్యుత్ సప్లై చేయడక పోవడంతో తమ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాము కిలోమీటర్ దూరంలో వెళుతున్న చెరువు పెద్ద కాలువ నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రధాన రహదారి ప్రక్కన త్రీఫేస్ లైన్ వుందని రోడ్డు ఇటు ప్రక్కకు కేవలం 100 గజాల దూరంలోని మోటార్ కు విద్యుత్ సప్లై చేయడానికి 100 రోజుల నుండి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు విమర్శించారు.దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వక పోవడం అంటే ఇదేనేమో అంటున్నారు శివపురం ఎస్సీ కాలనీ వాసులు .ఆర్డీటీ సంస్థ వారు అంత ఖర్చు చేసి బోరు వేయించి మోటారు బిగిస్తే మరి ప్రభుత్వం అధికారులు కనీసం విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేక పోవడం బాధకరమని వారు తెలియజేశారు.



నమ్మకమైన పంటగా రైతుకు ఆర్ధిక భరోసాను కల్పించే చీనీ తోటల సాగు భారంగా మారకూడదు అంటే ప్రభుత్వాలు కుడా చొరవ తీసుకుని ప్రత్యేక రాయితీలు కల్పించడం, పంటను అమ్ముకోవడానికి వీలుగా సమీప ప్రాంతాలలోనే మార్కెటింగ్ సదుపాయం కల్పించడం పంటకు సరైన రేటు వచ్చేలా చేయడం, చీనీ తోటల కు సంబంధించి రైతుల ఉత్పత్తి దారుల సంస్థలను,ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించడం వంటివి ఎంతైన అవసరం..



**రైతు చిరునవ్వే దేశాభివృద్ధికి చిరునామా**
**రైతు బాగుంటేనే దేశం బాగుపడుతుంది..**

జి.అజయ్ కుమార్
వ్యవసాయ మిత్రా, సి.ఈ.ఓ

# చెదురుతున్న చీనీ రైతుల కలలు





గార్లదిన్నె మేజర్ న్యూస్ : ఎన్నో ఆశలతో భవిష్యత్తుపై భరోసాతో తెలుగు రాష్ట్రాలలో చాలా మంది రైతులు చీనీ తోటలను చాలా ఏండ్ల నుండి సాగు చేయడం జరుగుతుంది, ఆంధ్రప్రదేశ్ లో చీనీగా, తెలంగాణలో బత్తాయిగా పిలవబడే ఈ తోటల సాగు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1,94,343 హెక్టార్లలో ఉండేది ఆ సంఖ్య క్రమంగా తగ్గి నేడు సగానికి చేరుకుంది. తెలుగు రాష్ట్రాలలో నల్లగొండ, అనంతపురం, ప్రకాశం, కడప జిల్లాల్లో చీనీ తోటల సాగు అధికంగా ఉంటుంది.. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో చీనీ తోటల సాగు అధికంగా వుంది ఉత్తర భారతంలో అనంతపురం చీనీ కాయకు మంచి డిమాండ్ కూడా ఉంది..

### చీనీ తోటల్లో దిగుబడులు తగ్గడానికి ముఖ్య కారణాలు:

- నాణ్యమైన అంటు మొక్కల లభ్యత లేకపోవడం
- నేలలో సారవంతత తగ్గడం మరియు నేల రకాన్ని బట్టి పంటలను సాగు చేయకపోవడం
- పరిమితికి మించి రసాయన ఎరువులు, పురుగుమందుల వాడడం తద్వారా పెట్టుబడులు అధికం కావడం
- నేల సారాన్ని పెంచే సేంద్రీయ (పశువుల ఎరువు,వర్మి కంపోస్టు , వేప పిట్టు లాంటివి)జీవన ఎరువులు(ట్రైకోడర్మా, మైకోరైజా, సుడోమొనాస్, అజాటొబాక్టర్, పి స్ బి, కె మ్ బి లాంటివి)వాడకం పోవడం
- చీడ పిడల, తెగుళ్ళ తీవ్రత పెరగడం, మారుతున్న వాతావరణ పరిస్థితులు మరియు మొక్కల్లో రోగ నిరోధశక్తి తగ్గడం, భూమిలో సారం తగ్గడం వంటి వాటి వల్ల మొక్కల్లో చీడ పిడల, తెగుళ్ళ తీవ్రత పెరుగుతుంది మరీ ముఖ్యంగా రసం పీల్చే పురుగులు (ఆకుముడత, పెనుబంక, ఎగిరే పెను, నల్లి, దోమ) లాంటివి, మరియు తీవ్రమైన తెగుళ్ళు అయిన పల్లాకు ,బంక తెగులు, ఎండు తెగులు,వేరుకుళ్ళ లాంటి వాటి వల్ల పంట దిగుబడులు తగ్గడం కొన్ని సార్లు మొక్కలు చనిపోవడం కూడా జరుగుతోంది
- విపరీతమైన గడ్డి మందుల వాడకం కూడా మొక్కలు చనిపోవడానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు
- సరైన యాజమాన్య పద్ధతులు పాటించక పొవడం
- నీటి యాజమాన్యంపై సరైన అవగాహన లేకపోవడం
- మార్కేట్ డిమాండ్ ను పట్టి పంట సాగు చేసుకోలేక పొవడం
- దళారి వ్యవస్థల సిండికేట్ వలన రైతు సరైన ధర పొందలేక పొవడం
- మార్కెటింగ్ పై రైతుకు సరైన అవగాహన లేకపోవడం
- ఎక్కువకాలం కాయలు నిల్వ వుండక పొవడం, ప్రాసెసింగ్ యూనిట్లు లేకపోవడం వంటి వాటి వల్ల రైతు ఎంత కష్టబడి సాగు చేసినా శ్రమకు తగ్గ ఫలితం పొందలేక పోతున్నాడు.

### చీనీ రైతును ఆర్థికంగా మెరుగు పరచడానికి కొన్ని మార్గాలు :

- ఆరోగ్యకరమైన ,నాణ్యమైన మొక్కల ఎంపిక
- చీనీ తోటలకు అనువైన నీరు నిల్వ వుండని నేలల్లో సాగు చేయడం ముఖ్యంగా ఎర్ర నేలలు చీనీ తోటల సాగుకు బాగా అనుకూలం
- భూసార పరీక్షలు చేయించి ఎరువులను తగిన మోతాదులో మాత్రమే వాడడం తద్వారా పెట్టుబడి తగ్గుతుంది
- అవసరాన్ని బట్టి మాత్రమే పురుగుమందులు, రసాయన ఎరువులను వాడడం
- గడ్డి మందుల వాడకాన్ని తగ్గించి సహజ కలుపు నివారణ పద్ధతులు పాటించడం
- సేంద్రీయ, జీవన ఎరువులు ఎక్కువగా వాడడం తద్వారా నేల సారవంతంగా మారి మొక్కలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయి
- సరైన సమయంలో సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం
- నీటి యాజమాన్యంపై అవగహన పెంచుకోవడం
- మార్కెట్ డిమాండ్ ను బట్టి పంటకు వెళ్ళడం
- మార్కెటింగ్ పై అవసరాన్ని బట్టి సరైన సమాచారాన్ని కలిగి వుండడం

వంటివి రైతుకు కొంతమేర మేలు చేకూరుస్తాయి ..

సాగు పై రైతుకు సరియైన అవగాహన లేక విపరీతమైన పెట్టుబడులు పెట్టి దిగుబడులు సరిగా రాక తీరా దిగుబడులు వచ్చినా దానికి తగిన రేటు లేక రైతు అప్పుల పాలు అయి ఆర్థికంగా చితికి పొవడం జరుగుతోంది..

చీనీ తోటల పంటల జీవిత కాలం గతంలో 20-25 సంవత్సరాల వరకు వుండేది కాని ప్రస్తుతం 10-15 సంవత్సరాలకే పరిమితం అయి రైతుకు భారంగా మారుతున్నాయి , మొదటి 5 సంవత్సరాలు రైతుకు పెట్టుబడి మాత్రమే వుండి రాబడి లేకపోగా తీరా కాపుకు వచ్చేసరికి వివిధ సమస్యలతో దిగుబడులు తగ్గి కాపు మొదలయిన 5-10 సంవత్సరాల లోపే తోట జీవిత కాలం ముగియడం రైతును ఆర్థికంగా చాలా నష్ట పర్చడం జరుగుతోంది..

## ఘనంగా శ్రీ జంబణ్ణ తాత రథోత్సవం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని పులకుర్తి గ్రామంలో వెలసినటువంటి శ్రీ సద్గురు జంబణ్ణ తాత రథోత్సవం గురువారం నాడు ఘనంగా నిర్వహించారు ప్రతి ఏటా ఆనవాయితీగా ఈ రథోత్సవ కార్యక్రమాన్ని మహాశివరాత్రి సందర్భంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా రెండు రోజులపాటు ఆలయంలో ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారు ఇందులో భాగంగా మొదటిరోజు అయినటువంటి బుధవారం నాడు ఆలయ ప్రధానార్చకులు కె హెచ్ ఎం మల్లికార్జున స్వామి ఆలయ పెద్దలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయంలో హోమం అలాగే స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ఇతరత్రా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇక సాయంకాలం ప్రత్యేకంగా స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు రాత్రి నుండి తెల్లవారే వరకు వివిధ ప్రదేశాల నుండి వచ్చిన భక్తుల చేత భజన కార్యక్రమం నిర్వహించారు . ఈ రథోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## రాజకీయ సిఫార్సులను నిరసిస్తూ నేడు బీసీ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా

**– జిల్లా వ్యాప్తంగా దరఖాస్తుదారులు పెద్ద ఎత్తున తరలిరండి**

**– ఏపీ చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి.లింగమయ్య**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం బీసీ,ఈబీసీ, కమ్మ, కాపు, రెడ్డి, బ్రహ్మణ, క్షత్రియ, వైశ్య కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతి,యువకులకు స్వయం ఉపాధి యూనిట్లకు ఎంపికలో అధికార పార్టీ నేతల రాజకీయ సిఫార్సులను నిరసిస్తూ నేడు జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఏపీ చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి.లింగమయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున హాజరౌతారని తెలిపారు. సబ్సిడి రుణాల మంజూరులో అర్హులందరికి ఇవ్వాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ ధర్నాకు జిల్లా వ్యాప్తంగా సబ్సిడి రుణాల కోసం దరఖాస్తుదారులు భారీగా తరలిరావాలని లింగమయ్య పిలుపునిచ్చారు.

## రైతులు ఈకేవైసి తప్పకుండా చేయించుకోవాలి : ఏఓ



శింగనమల,మేజర్ న్యూస్ : రబీ 2024-25 ఈ పంటా నమోదు తో పాటు ఈకేవైసి మార్చి 3 వ తేదీన ముగుస్తుందని రైతులందరు తప్పనిసరిగా ఈపంట నమోదుతో పాటు ఈకేవైసి సరైన సమయంలో పూర్తి చేసుకోవాలని శింగనమల మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 5 నుండి 10వ తేదీ వరకు జాబితా ఆర్ఎస్ కే లలో డిస్ ప్లే సోషల్ ఆడిట్ చేయబడును. మండలంలోని రైతులు రైతు సేవా కేంద్రాలలోని వ్యవసాయ సిబ్బందిని కలిసి పై తేదీలలోపు పంట నమోదు ఈకేవైసి పూర్తి చేయుంచు కోవాలని తెలియజేశారు.

## బిజెపి కార్యాలయంలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల బిజేపి కార్యాలయంలో స్వాతంత్ర సమర యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ 94 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి బిజేపి నాయకులు ఘన నివాలర్పించారు.ఈ సందర్భంగా బిజేపి మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ అతి చిన్న వయసులోనే స్వతంత్ర సమరయోధంలో పాల్గొని బ్రిటిష్ వారిని ఎదిరించారని తెలియజేశారు. అతి చిన్న వయసులోనే స్వాతంత్రం కోసం భరతమాత ఒడిలో చేరిన గొప్ప మహనీయుడు ఆయనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెంకట స్వామి, చాణక్య, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాల్లో పరిటాల శ్రీరామ్

**శ్రీకాటకోటేశ్వర స్వామిని దర్శించుకున్న శ్రీరామ్**



తాడిమర్రి మేజర్ న్యూస్ : చిల్లవారిపల్లి శ్రీ కాటకోటేశ్వర స్వామి క్షేత్రాన్ని ఆయన సందర్శించారు.అన0తరం స్వామి వారిని దర్శించుకున్నారు . జిల్లాలో నలుమూలలు నుంచే కాకుండా రాయలసీమలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలి రావడంతో క్షేత్రం కిక్కిరిసిపోయి కనిపించింది. ఆలయ నిర్వాహకులు, పూజా కార్యక్రమాలు నిర్వహించే వారు శ్రీరామ్ కు ఘనస్వాగతం పలికారు. ముందుగా కాటమయ్యస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాప ాకులు, అధికారులతో ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులను శ్రీరామ్ పలుకరించారు. భక్తులు సంయమనంతో ఉండి స్వామి వారిని దర్శించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ ప్రజలపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.





## మహిమాన్వితుడు వీరనారాయణ స్వామి

**– భక్తసంద్రమైన వీరనారాయణ స్వామి పరుష**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినం మరొకటి రోజున మండల పరిధిలోని సంకేపల్లి పరుషమాను లలో ప్రత్యేక గద్దెపై కొలువైన మహా మహిమాన్వితుడు వీరనారాయణ స్వామిని దర్శించు కొనడానికి తరలి వచ్చిన వేలాది భక్తుల శరణు ఘోషలతో ఈ ప్రాంతం ప్రతిధ్వ నించింది. అత్యంత సుందరంగా అలం కరించిన ఎద్దుల బం డ్లు, వివిధ రకాల వాహనాలతో గద్దె చుట్టూ భక్తులు భక్తి శ్రద్ధలతో చేసిన ప్రదక్షి ణలు ప్రత్యేకంగా నిలిచాయి. నిత్యం కమ్మవారిపల్లిలో కొలువై భక్తుల తో నిత్య పూజలందుకొని వీరనారాయణ స్వామి ప్రతి ఏటా శివరాత్రి మొలసటి రోజున సంకేపల్లి పరుషమా నులలో కి తరలివచ్చి సాయంకాలం వరకు భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం ఇక్కడ ఆచారం. ప్రత్యేక గద్దెపై అత్యంత సుందరంగా వివిధ పరిమళ భరిత పుష్పాలు, వెండి గొడు గుల తో తీర్చిదిద్దిన ప్రత్యేక ఎలవల గంపలో ఉన్న స్వామి వారిని చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి, దూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది భక్తులు దర్శించుకొని ముక్కులు తీర్చు కోవడం, గ్రామ సీమ లు శాంతి సౌభాగ్యా లు, పాడి పంటలు తో సమృద్ధిగా ఉండాలని, ఎటు వంటి ఇది బాధలు కలగకుండా గ్రామీణ ప్రశాంతంగా జీవించాలని, పంట సాగుకు అవసరమైన వానలు కురవాలని, పంటలు బాగా పండాలని మొక్కుకునే రైతన్నలు తమ భక్తి చాటుకోవడానికి , రైతులకు నేస్తాలైన ఎద్దులు, ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు ను ప్రత్యేకంగా అలంక రించి స్వామివారి గద్దె చుట్టు భక్తి ప్రపత్తు లతో కోలాహలంగా ప్రదక్షిణలు చేయడం ఇక్కడ ప్రత్యేకం. ప్రతి ఇంటా తమ పిల్లలకు నారా యణమ్మ, నారాయణ స్వామిగా పెట్టుకో వడం స్వామిపై వారి కున్న భక్తిని చాటు తుంది. శివరాత్రి మొరసటి రోజున తెల్లవారు జామున కమ్మవారి పల్లి నుండి పరుష మానులలోకి భక్తుల కోలాహలాల మధ్య ఊరేగుతూ వచ్చి గద్దెపై కొలువై సాయంకాలం వరకు దర్శన భాగ్యం కల్పించి తిరిగి కమ్మ వారిపల్లికి చేరుకో వడం జరుగుతుం దన్నారు. ఈ సంద ర్భంగా తెల్లవారు జామున వరకు ప్రత్యే క భజనలు పూజలు నాటికలు ప్రదర్శిం చడం జరుగుతుంది అన్నారు. స్వామి వారికి భక్తులు బి య్యం , బేడలు వంటి వి మొక్కులుగా అంద జేస్తారన్నారు. రైతులు తమ ఎద్దుల పండ్లను ఎద్దులను ట్రాక్టర్లను ప్రత్యేకంగా అలం కరించి స్వామివారి చుట్టూ చేసే ప్రదక్షి ణలు తిలకించడానికి పెద్ద ఎత్తున ప్రజలు రావడం జరుగుతుంది అన్నారు. స్వామివారి దర్శించుకొ నడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా ఉచిత అన్నదానం, చేశారు తాగునీరు సౌకర్యం, మౌలిక వసతులు ను దేవా లయ అభివృద్ధి కమిటీ , దాతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

## మార్చి 2న లలితా సహస్రనామ పారాయణం

**– విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన అకాడమి**



రాయదుర్గం, మేజర్ న్యూస్: శ్రీ కళారాధన భరతనాట్య డ్యాన్స్ అకాడమి 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 2వ తేదీన (ఆదివారం) ఉదయం 10 గంటలకు స్థానిక చిందనూరు కళ్యాణ మండపంలో 150 మందితో లలిత సహస్రనామ పారాయణం చేయిస్తున్నట్లు అకాడమి అధ్యక్ష, కార్యదర్శులు శ్వేతపద్మిని, విదూషి జ్యోతి నగేష్ తెలిపారు. ఈ మేరకు వారు స్థానిక చిందనూరు కళ్యాణ మండపంలో గురువారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఇంతవరకు దేశ చరిత్రలో ఇంతమందితో లలిత సహస్రనామ పారాయణం గావించలేదన్నారు. అంతరాష్ట్ర స్థాయిలో రాయదుర్గంలో నిర్వహించే ఈ ప్రోగ్రాం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. భారతదేశ సాంప్రదాయ, సంస్కృతిని పరిరక్షిస్తూ ప్రపంచంలోనే దేశ ఔన్నత్యాన్ని కాపాడుకునే క్రమంలోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం చెన్నై నుండి హాజరయ్యే నోబుల్ వరల్డ్ రికార్డు బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సాయంత్రం 4 గంటలకు క్లాసికల్ డ్యాన్స్ ప్రోగ్రాం ఉంటుందని వారు తెలిపారు. రాయదుర్గం పేరు నోబుల్ రికార్డు లో చోటు దక్కించుకుంటున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం మల్లాపురం నరసింహస్వామి పీఠాదిపతి రామ్మూర్తి స్వామీజీ, రామకృష్ణ మఠం అర్చనానంద స్వామి సాన్నిధ్యంలో జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఇతరత్ర ప్రముఖులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్యాన్స్ స్టూడెంట్స్ నిఖిత, దీప్తి తో పాటు ప్రశాంత్, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నిత్యం కొత్త అంశాలను నేర్చుకోవాలి

**– మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ గూడపాటి**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : డాక్టర్ గూడపాటి దయాకర్ రావు మోటివేషనల్ స్పీకర్ నెల్లూరు నుంచి అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల లో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు నిర్వహించిన మోటివేషనల్ క్లాస్ లో పాల్గొనడం జరిగింది. డాక్టర్ దయాకరరావు మాట్లాడుతూ నేటి విద్యార్థులు చదవడం కంటే సోషల్ మీడియాలో రీల్స్ చూస్తూ ఎక్కువ సమయం గడపడం కంటే కొత్త విషయాలు నేర్చుకోవడం మంచిదని సూచించారు... పాజిటివ్ ఆటిట్యూడ్, కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ గురించి చాలా అంశాలు ప్రస్తావించారు... కమ్యూనికేషన్ స్కిల్స్ లో మాట్లాడటం కంటే వినడం మంచిదని, వినటం వలన కొత్త విషయాలు నేర్చుకోవచ్చునని తెలిపారు. అలాగే మీరు చదివే ఈ కొద్దీ సంవత్సరాలు గొడవలు, కలహాలు అవసరమా..? ఆలోచించండి..! చదువు పై శ్రద్ధ కనబరచండి అంటూ సూచించారు... తల్లి, తండ్రుల మీద ఎప్పుడు గౌరవం చూపించాలని చెప్పారు. శిల నీవే - శిల్పం నీవే - శిల్పి నీవే, అని చెప్తూ నీలో దాగి ఉన్న శిల్పన్ని నీవే సరైన మార్గం లో నడుచుకుంటూ మంచి శిల్పం గా మలచకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ మీ తల్లి, తండ్రులతో రోజు కొద్దీ సమయం వెచ్చించాలని సూచించారు... మీ నుంచి మీ పేరెంట్స్ కోరుకునేది మీ మోహం లో చిరునవ్వు మాత్రమే... దానిని ఎప్పటికి చెరిగిపోనివ్వ కుండా చూసుకోండి... మీరు మీ లైఫ్ లో ఒక లక్ష్యం పెట్టుకొని దాన్ని నెరవేర్చుకునే దిశగా వెళ్లాలని సూచించారు.

# మట్టి అక్రమ తరలింపులో చర్యలు ఏవీ..?

**-మరువ కాల్వ తగ్గించిన పట్టించుకొని ఇరిగేషన్ శాఖ**





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మట్టిని తరలించడానికి అనుమతులు ఇచ్చే అధికారం లేకపోయినా ఉన్నట్లుగా అనుమతులు ఇచ్చి మట్టి అక్రమ తరలింపుకు సహకరించి అధికారి పై నేటికీ చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలకు వ్యక్తం అవుతున్నాయి... పులేరు మైనర్ ఇరిగేషన్ చెరువులో నుంచి అక్రమంగా నల్ల మట్టి తరలించడానికి ఉన్నతాధికారులు జారీ చేయాల్సిన అనుమతులను తానే ఇచ్చేసినా విషయం తెలిసినదే. చర్యలు తీసుకోలేరన్న ధీమా కాబోలు తనను ఎవరూ ఏమి చేయలేరని మళ్లీ గోరంట్ల పట్టణంలోని రావికుంట చెరువు మరవ కాలువను రియల్టర్ కోసం సగానికి సగం వెడల్పు తగ్గించి కట్టిన వైనం వెలుగు చూసింది. వెంకటరమణపల్లి చెరువులో మట్టి తరలించడానికి కొందరు అనుమతుల కోసం తహశీల్దారు వద్దకు వెళ్లి కోరగా.. నీటి పారుదల శాఖ డిఇఇ మట్టి తరలింపుకు అనుమతులు కోసం సిఫారసు లేఖ రాశారు. నిబంధనలు ప్రకారం ఈ లేఖను అనుమతుల కోసం ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు ఇ.ఇ, ఎస్.ఇలకు డిఇఇ సిఫారసు చేయాల్సి ఉంది. అయితే డిఇ ఇవేమి చేయకుండా ఉన్నతాధికారుల అధికారాలను లెక్క చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా మట్టి రవాణాకు అనుమతులు లేకున్నా ఏకంగా తహశీల్దార్ సిఫారసు లేఖ పైనే చెరువులో మట్టి తరలించుకోవచ్చు అంటూ లిఖిత పూర్వకంగా ఉత్తర్వులు ఇచ్చేశారు. ఇదే అదునుగా సదరు దరఖాస్తుదారుడు పగలు, రాత్రి అన్న తేడా లేకుండా, చెరువులోని మట్టిని తరలించేశారు. విషయం తెలుసుకొన్న రైతులు ఏదేమిటని ప్రశ్నిస్తే తమకు అనుమతులు ఉన్నాయంటూ నకిలీ అనుమతి పత్రాలు చూపిస్తూ తరలింపు కొనసాగించారు. నకిలీ అనుమతి పత్రం గురించి వెలుగు చూడటం తో "నకిలీ అనుమతి పత్రాలు చూపిస్తూ చెరువు మట్టి దర్జాగా దోపిడీ అన్న శీర్షికన నేటి దిన పత్రిక సూర్య లో ఈ నెల 20న వివరంగా ప్రచురితమైంది. అలాగే డిఇఇ పనితిరు గురించి కథనాలు ప్రచురితమయ్యాయి. చెరువు మట్టి తరలింపు కోసం నకిలీ అనుమతి పత్రాలు జారీ విషయం ఇరిగేషన్ శాఖ ఇఇ రాధాకృష్ణ, ఎస్.ఇ విశ్వనాథరెడ్డిలను అప్పట్లో వివరణ కోరగా.. మట్టి తరలించడానికి డిఇఇ అనుమతులు ఇవ్వడానికి వీల్లేదని మట్టి తరలించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం జిఓ ని ఇవ్వలేదని వారు చెప్పారు.

గోరంట్ల రావిచెరువు మరవ కాలువ సింగిరెడ్డిపల్లి గ్రామం వైపుగా ఉంది. ఈ మరవ నీరు చిత్రావతి నదిలోకి కలుస్తాయి. చెరువు మరవ సుమారు 60అడుగుల వెడల్పు ఉంటుంది. చెరువు నిండితే వేగంగా ఈ మరవ నీరు బయటకు ప్రవహిస్తాయి. కాలువ మరవకు అతి దగ్గరే వెడల్పును తగ్గించి రాతి కట్టడాలతో కట్టించేశారు. రాతి కట్టడాలు కట్టించారే ఎందుకన్న అనుమాలు వస్తాయి. 150మీటర్ల దూరంలో ఒకరు రియల్ ఎస్టేట్ వెంచర్ వేశారు. కాలువ వెడల్పు తగ్గిపోయిందన్న ఊసేలేదు. అన్ని తెలిసే ఎవరేమి చేస్తారన్న ధీమాతోనే కాలువ వెడల్పు తగ్గించారన్నది రైతులు ఆరోపిస్తున్నారు ఏమి చేసినా ఎవరూ పట్టనట్టు వ్యవహరిస్తున్నారంటే, ఆరోపణలపై అందరిలో జరుగుతున్న చర్చకు బలం చేకూరుతోంది. చెరువులను కాపాడాల్సిన అధికారులే ఇలా వ్యవహరిస్తుంటే ఎవరికి చెప్పుకోవాలంటూ రైతులు వాపోతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# రోగులకు సేవ చేయటంలోనే సంతృప్తి ఉంది

**- శ్రీ సత్య సాయి సేవ సమితి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రోగులకు సేవ చేయుటలోనే సంతృప్తి తో పాటు సంతోషం కూడా కలదని శ్రీ సత్య సాయి సేవ సమితి-2 సుబ్బదాసు భజన మందిరం నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల 110 మంది రోగులకు పాలు, బ్రెడ్లు ,బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పుట్టపర్తి సాయిబాబా సందేశం ప్రకారం తాము ఈ సేవా కార్యక్రమాలను గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహాయ సహకారములతో నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఈ సాయి సేవలో దాతగా ఎక్కాల సత్యనారాయణ కుటుంబ సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలను తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ మాధవి మాట్లాడుతూ అమభజన మందిరం వారు చేస్తున్న ఈ సేవలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకం అవుతాయని తెలిపారు. ఇలాంటి సుబ్బ సేవలు రోగులకు వరం లాగా మారడం నిజంగా సంతోషదాయకమని తెలిపారు. తదుపరి నిర్వాహకులకు ప్రభుత్వ ఆసుపత్రి తరపున కృతజ్ఞతలను తెలియజేశారు.

# గొర్రెల యజమానికి ఆర్థిక సాయం అందించండి

**- ఇన్చార్జి హరీష్ బాబు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :-** రోడ్డు ప్రమాదం కారణంగా గొర్రెలు చనిపోవడంతో తీవ్రంగా నష్టపోయిన గొర్రెల యజమాని నారాయణస్వామికి ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు అధికారులను ఆదేశించారు. తిప్పేపల్లి గ్రామానికి చెందిన అరివేటి నారాయణ స్వామి గారి గొర్రెల మందపై ఐచర్ వాహనం దూసుకెళ్లడంతో 27 గొర్రెలు మృతి చెందాయి. అనంతపురం-చెన్నై జాతీయ రహదారిలోని తంబాపురం సమీపంలో ఐచర్ వాహనం దూసుకెళ్లడంతో 27 గొర్రెలు మృతి చెందాయి. ఈ విషాదకర సంఘటనను తెలుసుకున్న మంత్రి గారి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు గారు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా, హరీష్ బాబు గారు పోలీస్ అధికారులతో మాట్లాడి ప్రమాదం జరిగిన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం, అనిమల్ హస్బండ్రీ %జీణ% గారితో మరియు %=ణూ% గారితో చర్చించి గొర్రెల యజమాని అరివేటి నారాయణ స్వామి గారికి తగిన సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గొర్రెల యజమాని అరివేటి నారాయణ స్వామి గారు, ఈ ప్రమాదంలో తన గొర్రెలు కోల్పోయి తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున వీలైనంత త్వరగా సహాయం అందించడం అత్యవసరమని చెప్పారు.

హరీష్ బాబు ఈ విషాద ఘటనపై తీవ్ర దిగులును వ్యక్తం చేస్తూ, నారాయణ స్వామి గారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ కొనసాగించాలని పోలీసు అధికారులను కోరారు.

## అర్బన్ హెల్త్ సెంటర్లను తనిఖీ చేసిన డీఎం అండ్‌హెచ్ఓ



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్లను గురువారం జిల్లా వైద్యాధికారి పైరోజేబేగం తనిఖీచేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి పైరోజ్బేగంకొత్తపేట, సాయినగర్, దుర్గానగర్, శివానగర్ గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్లను తనిఖీ చేసి అందులో రికార్డులను, హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ఎన్సీడీ 3.0 సర్వేపై ఆరాతీసి సకాలం లో వందశాతం పూర్తీ చేయాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. అర్బన్ హెల్సిం టర్లలో మందులుస్టాక్ రికార్డులు, వ్యాధినిరోధక టీకాలు నిల్వలను పరిశీలించారు. ఓపీ సేవలపై కూడా ఆరాతీశారు. ఆస్పత్రికి వచ్చే రోగులను ఆపాయ్యంగా మాట్లాడి వైద్యసేవలు అందించాలన్నారు. ఆమె వెంట డిప్యూటీ డిఎంఅండొచఓ సెల్వియా" సాల్మాన్,వైద్యసిబ్బంది ఉన్నారు.

## అబ్బురపరచిన నాట్యప్రదర్శన



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయంలో లలిత నాట్యకళానికేతన్ కళాకారులు నిర్వహించిన నాట్యప్రదర్శన అబ్బురపరచింది. ఆలయ 0లో బుధవారం రాత్రి స్వామి వారి కల్యాణోత్సవానికి ముందు లలిత నాట్యకళానికేతన్గురువులు బాబూబాలాజీ, రామలాలిత్య ఆధ్వర్యంలో నాట్యప్రదర్శన, ఓం శివోహం అనే నృత్య రూపకం పలువురిని ఆకట్టుకుంది. అదే విధంగా స్వయంభు కాల బైరవ స్వామిఆలయంలో మానస నృత్య కళా కేంద్రం వారిచే ప్రత్యేకనృత్య ప్రదర్శనలు నిర్వహించారు. నృత్యప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. దీంతో మానస నృత్య కళాకారిణి మానసకు చేనేత ప్రముఖుడు, టీడీపీ నాయకులు సందారాఘవ, జింకా పురుషోత్తం, ఆలయ అర్చకులు ధనుంజయ ఆచారిలు చేతులమీదుగా సన్మానించారు.

## అన్నా క్యాంటీన్ ద్వారా నాణ్యమైన భోజనం అందించండి

**- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములో ఉన్నటువంటి రెండు అన్నా క్యాంటీన్లలో పేద ప్రజలకు నాణ్యత గల భోజనమును, అల్పాహారమును తప్పక అందించాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని అన్నా క్యాంటీన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి అన్నా క్యాంటీన్ లో ఉన్నటువంటి పదార్థాలను వారు పరిశీలించారు. అల్పాహారం నాణ్యతగా ఉందా, లేదా అని కూడా రుచి చూశారు. మున్సిపల్ ఆఫీస్ ద్వారా వాటర్ సక్రమంగా పంపిణీ అవుతోందా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ విషయంలో అన్న క్యాంటీన్ సిబ్బంది శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం క్యాంటీన్లో టిఫిన్ తింటున్న వ్యక్తులతో నేరుగా మాట్లాడి, నాణ్యత ఎలా ఉందన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 28న కౌన్సిల్ సమావేశం :

**-మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఈ నెల 28వ తేదీ ఉదయం 11గంటలకు అత్యవసర సమావేశమును కౌన్సిల్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో పట్టణములోని పలు సమస్యలను, అజెండాలోని పలు అంశాలపై చర్చించి కౌన్సిలర్ల ఆమోదం పొందడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎండాకాలం ఉన్నందున తాగునీటి కొరత, విద్యుత్ తదితర అంశాలపై కూడా చర్చించబడునని వారు తెలిపారు.

## శివరాత్రి పర్వదినాన మారక్కదేవికి ప్రత్యేక పూజలు..



గుడిబండ మేజర్ న్యూస్:గుడిబండ పట్టణంలో మాల ఎం,ఆర్,మూర్తి మిషన్ ఆవరణంలో వెలసిన గొర్లహట్టి మారెక్క దేవికి మహాశివరాత్రి పండుగ సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాద వినియోగం , భక్తి కీర్తనలు, నిర్వహించడం జరిగినది ఈ పూజా కార్యక్రమంలో మాల ఎం,ఆర్ మూర్తి, మాల మహానాడు తాలూకా అధ్యక్షులు, బిఆర్ పాండురంగమూర్తి, కార్యదర్శి, కె,సోమకుమార్, మోవా అధ్యక్షులు, కాచికుంట, వెంకటేష్, ఆర్,తిప్పే స్వామి, అమరాపురం అధ్యక్షులు, ఎం,నరసింహమూర్తి, డా, చంద్రశేఖర్, రొళ్ల, అధ్యక్షులు, ఎం,చొక్కన్న, అధ్యక్షులు ఓబులప్ప,గోపాలప్ప, గురుస్వామి, సోమన్న, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

## శాసనకోటలో పౌర హక్కులపై అవగాహన



పరిగి మేజర్ న్యూస్ : ప్రజలు తమకు కల్పించిన పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ హసీనా సుల్తానా పేర్కొన్నారు. మండల పరిధిలోని శాసన కోట ఎస్సీకాలనీలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా పౌరహక్కుల అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుల వివక్ష, అంటరానితనం, హక్కులకు భంగం కలిగించడం అదేవిధంగా పిల్లలకు మెరుగైన విద్య అందేలా తల్లిదండ్రులు బాధ్యతలు చేపట్టాలన్నారు. పిల్లల చదువులు మధ్యలోనే ఆపివేయకుండా వారిని ప్రోత్సహించి చదివిస్తే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పిస్తున్న పౌర హక్కులపై పూర్తి అవగాహన కలుగుతుందని తహసీల్దార్ హసీనా సుల్తానా వివరించారు. ఎస్ఐ రంగడు యాదవ్ మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ చట్టాలకు లోబడి, అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని చట్టాలకు లోబడి జీవన విధానం కొనసాగించాలని, చట్టానికి ఎవరు కూడా అతీతులు కాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరే సిద్దేశ్వర వీఆర్వో మద్దిలేటి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రామాంజనేయులు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ విరనారాయణ గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## భక్తులకు అన్నదానం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో బుధవారం రోజున జరిగిన రథోత్సవ కార్యక్రమానికి ఇతర రాష్ట్రాల నుండి ఇతర గ్రామాల నుండి వస్తున్న భక్తులు ఆకలికి ఇబ్బంది పడకుండా, లేపాక్షి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, హెూటల్ బసవరాజ్, మల్లన్నగారి వెంకటేష్, జనసేన పార్టీ ఆధ్వ ర్యంలో ముదిరెడ్డిపల్లి గ్రామస్తులు వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగానే బిజెపి పార్టీ ఆధ్వ ర్యంలో 2000 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. స్థానిక హరిజన కాలనీకి చెందిన డాక్టర్ గోపీచంద్ భక్తులకు వాటర్ ప్యాకెట్లను అందజేశారు.

## చెర్లోపల్లిలో ఇరు వర్గాల ఘర్షణ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండలం చెర్లోపల్లి లో శివరాత్రి జాగరణ సందర్భంగా జూదమాడుతున్న వ్యక్తుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్న ఘటన ఒకరిపై నలుగురు దాడి చేసుకునే పరిస్థితి తీసుకొచ్చింది. మహాశివరాత్రి సందర్భంగా రాత్రి జాగరణ చేస్తున్న సమయంలో కులశేఖర్ రెడ్డి,, భయపరెడ్డి, భువన రెడ్డి, హరికృష్ణ జూదమాడుతూ కాలక్షేపం చేశారు. ఈ క్రమంలో ఏదో విషయమై వారి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో అందరూ ఎవరెవరు ఇళ్లకు వారు వెళ్లిపోయారు. అనంతరం హరికృష్ణ ఇంటి వద్దకు వెళ్లి మిగిలిన నలుగురు వ్యక్తులు ఆయనపై దాడి చేసినట్లు బాధితుడు తెలిపారు. నేను వైసిపి కార్యకర్త కావడం వల్లే అధికార పార్టీకి చెందిన వాళ్లు నాపై దాడి చేశారని బాధితుడు తెలిపారు. బాధితుడు గాయాలతో పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

## విద్యానిధి జూనియర్ కళాశాల తనిఖీ..

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండల పరిధిలోని కాలువపల్లి విద్యానిధి జూనియర్ కళాశాలలో మార్చి 1తేదీన ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తాసిల్దార్ హసీనా సుల్తానా గురువారం తనిఖీ చేశారు. కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన ప్రహరీ భద్రతా అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.



# దినకూలీ అనూరాధ ప్రమాదవశాత్తు మృతి

**- నిరుపేద మహిళా మృతి అత్యంత బాధాకరం - ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం**

**- మృతిపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**





**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండలం ఇనగలూరు వద్ద దిన కూలి పని కోసం వెళ్లి రాతి కప్పు అకస్మాత్తుగా విరిగి పడి నిరుపేద కూలి అనూరాధ (46) ప్రమాదశావత్తు మృతి చెందారు. ఈ సమా చారాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిరుపేద మహిళా మృతి అత్యంత బాధాక రమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మండలం లోని చౌడంపల్లి గ్రామానికి చెందిన అనురాధ , ఆమె భర్త బండి వెంక టేష్ ది వ్యవసాయ కూలీ కుటుంబం. మృతురాలికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.ఆ కుటుం బానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భరోసా ఇచ్చారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని తెలిపారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పోలీసులను కోరారు.సంఘటన స్థలంలో ఎస్సై మల్లికార్జున రెడ్డి వివరాలు తెలుసుకుని పోస్టుమార్టం నిమిత్తం కదిరికి తరలించారు.

## వరి పొలాలను పరిశీలిస్తున్న కదిరి ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని వంక మద్దిచెరువు ఆయకట్టు కింద సాగుచేసిన వరి పొలాలను గురువారం కదిరి ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు పరిశీలించారు.వరి పంటను డిసెంబర్ జనవరి మాసంలో సాగు చేసిన వంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డాక్టర్ రామసుబ్బయ్య, డాక్టర్ రమేష్ నాయక్ వ్యవసాయ పరిశోధన స్థానం కదిరి వారు, వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వరి ప్రస్తుతం పిలక దశ నుంచి వెన్ను దశ వరకు ఉన్నట్లు తెలిపారు. వరి తర్వాత వరి సాగు చేసే రైతులు సరైన ఎరువులు యాజమాన్యం చేయడం లేదు. అందువలన వరి పంట పెరుగుదల తక్కువగా ఉండి పొటాషియం లోపం, జింకు లోపము కనిపించుచున్నవి. కావున రైతు సోదరులు పొటాషియం లోపం నివారణకు 5.0 గ్రాములు పొటాషియం నైట్రేట్ లీడర్ నీటిలో పిచికారి చేయవలెను. జింక్ లోపం నివారణక జింక్ సల్ఫేట్ 2.0 గ్రాములు లీటర్ నీటికి పిచికారి చేయవలెను. వరిలో పిలక దశలో 50 కేజీల యూరియా ఎకరానికి వాడవలెను. వెన్ను దశలో 50 కేజీల యూరియా ప్లస్ 25 కిలోల పొటాష్ ఎరువు ఎకరానికి వాడవలెను. కాండం తొలుచు పురుగు, ఆకుముడత నివారణకు కోరాజిన్ 0.3 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయవలెను. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ లు రైతులు పాల్గొన్నారు.

## బాలికను మోసగించిన యువకునిపై పోక్సో కేసు నమోదు

అగళి మేజర్ న్యూస్: మైనర్ బాలికను మోసం చెసిన కేసులో మధు అనే యువకునిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ వీరేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు .మండలంలోని జంగమారనహళ్లి గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక తప్పి పోయిన సంఘటనలో ఆమె తల్లి ఫిర్యాదు మేరకు ఈ నెల 14 న అగళి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు గా నమోదు చేశారు.సదరు తప్పి పోయిన అమ్మాయి ఆచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టగా ఆమె మైనర్ బాలిక అని తెలిందని బాలికను మడకశిర పట్టణానికి చెందిన మధు అనే యువకుడు ప్రేమ పేరుతో తీసుకొని వెళ్లడని తేలడంతో అతని పై పోక్సో కేసు నమోదు చేసి సదరు వ్యక్తి నీ మడకశిర కోర్టు జె ఎఫ్ సి ఎం ముందు హాజరు పరిచగా కోర్టు వారు 14 రోజులపాటు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ



మడకశిర, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆమీదాల గొంది గ్రామ సమీపంలో గురువారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో పట్టణానికి చెందిన తాపీ మేస్త్రి నగేష్ అదేవిధంగా మల్లి నాయకనపల్లి గ్రామానికి చెందిన సోము అనే వ్యక్తులకు ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు అయ్యాయి. గాయపడ్డ వ్యక్తులను స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## తాడిమర్రిలో నేడు విద్యుత్ సరఫరా బంద్

తాడిమర్రి మేజర్ న్యూస్ : తాడిమర్రి దాడి తోటలకు సంబంధించి నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎ ఈ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిమర్రి, దాడి తోట సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు ఉన్నందువలన ఈ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు..

## కమనీయం.. శివపార్వతుల కల్యాణం

**- రమణీయం.. రథోత్సవం**

**- భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తజనం**



తాడిపత్రి మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన పురాతన క్షేత్రమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముందుగా మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు శంకరయ్య శర్మ, గిరి శర్మ, నందు స్వామి, రామకృష్ణ శర్మ, మహేష్ శర్మ రవి శర్మ, గంగాధర్ శర్మ, తెల్లవారుజామునే శివపార్వతులకు అభిషేకలు, కుంకుమ అర్చనలతో మాఘ మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో శివపార్వతుల కల్యాణాన్ని వేదమంత్రో చ్ఛరణ మధ్య కమనీయంగా జరిపించారు. స్వామివారి కల్యాణోత్స వాన్ని వీక్షించేందుకు భక్తులు భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రమణీయం.. శివపార్వతుల రథోత్సవం



మహాశివరాత్రి పురస్కరించుకొని శివపార్వతుల రథోత్సవం వైభంగా నిర్వహించారు. మాఘమాస పూజలను పురస్కరించుకుని శివపార్వతులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివపార్వతులను రథంపై ఏర్పాటుచేసి గాంధీ కట్ట నుంచి చిన్న బజారు మీదుగా ఆంజనేయ స్వామి విగ్రహం వరకు సాంస్కృతిక నృత్యాలు, మంగళవాయిద్యాలు, బాణా సంచాలు కాలుస్తూ, డీజేల మధ్య ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, పట్టణ సీఐ సాయి ప్రసాద్, రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి పోలీ సు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామాంజనేయులు, చంద్రమోహన్ నాయుడు, పరిశ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కంటిపై కునుకు లేదు... భక్తుల భద్రత మరువలేదు...

**- జిల్లా ఎస్పీ , కలెక్టర్ ప్రత్యేక చొరవ - రాత్రంతా చిల్లవారిపల్లిలోనే జాగరణ - ఎలాంటి గొడవలు లేకుండా సమన్వయం**

**- గుర్రాలు, ఆభరణాలు దేవాలయానికి తీసుకెళ్లి దిగ్విజయంగా పూజలు - ప్రశాంతంగా కాటి కోటేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాలు**



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో కాటి కోటేశ్వర స్వామి ఆలయం. గత కొన్నేళ్లుగా అనేక వివాదాలకు.. ఆందోళనలకు నిలయం. ప్రతి ఏటా శివరాత్రి వచ్చిందంటే.. భక్తులలోనూ.. ప్రజలలోనూ తీవ్ర ఆందోళన నెలకొనేది. రెండు వర్గాల మధ్య పూజలకు సంబంధించిన విషయంలో నెలకొన్న వివాదం పలు సందర్భాల్లో అనేక గొడవలకు దారితీసింది. అయితే ఈసారి మాత్రం కాటి కోటేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. ఇందుకు ప్రధాన కారణం జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ధర్మవరం , పెనుగొండ డిఎస్పి లు హేమంత్ కుమార్ , స్పెషల్ బ్రాంచ్ అధికారులు ,ధర్మవరం పోలీస్ అధికారులు రెవిన్యూ దేవాదాయ శాఖ అధికారులు గత 15 రోజుల్లో ముందే కాటి కోటేశ్వర దేవాలయాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా ప్రత్యేక పోలీసు పోలీస్ బలగాలను రంగం లోకి దింపారు. జిల్లా కలెక్టర్‌తో కలిసి చట్టరీత్యా ఎస్పీ చేపట్టిన ముం దస్తు చర్యలు, స్థానికులతో చేసిన సంప్రదింపులు సత్ఫలితాలిచ్చాయి. దీంతో విగ్రహాల ఊరేగింపు విషయంలో తలెత్తిన వివాదం జిల్లా ఎస్పీ వి రత్న , జిల్లా కలెక్టర్ చేతన్ కంటిపై కునుకు లేకుండా.. భక్తుల భద్రతే లక్ష్యంగా ప్రత్యేక చొరవతో ఈ ఉత్సవాల నిర్వహణలో పాలు పంచు కోవడంతో ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాం తంగా శివ రాత్రి ఉత్సవాలు ముగిశాయి. తాడిమర్రి మండలం లో వెలసిన కాటి కోటేశ్వర స్వామి దేవాల యంలో ప్రతి ఏటా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తారు సాధారణంగా ఈ ఉత్సవాలు మొదలయ్యే కావాలంటే చిల్లవారిపల్లి గ్రామం నుండి చెక్క గుర్రాలు ఆభరణా లు చిల్లి వారి పల్లి గ్రామం నుండి కాటి కోటేశ్వర క్షేత్రం వరకు ఊరేగింపుగా రావాలి ఆలయంలో అలంకరణ చేసిన అనంతరం పూజా కార్యక్రమంలో మొదలవుతాయి. అయితే ఈ కాటి కోటేశ్వర దేవాలయం దేవాదాయ శాఖ ఆధీనంలో వెళ్లడంతో, ఈ కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని అధికారులు ఏర్పాట్లు చేసుకున్నారు. చిల్లవారిపల్లె గ్రామంలో ఉన్న గుర్రాలు ఆభరణాలు తీసుకెళ్లేందుకు పోలీసులు దేవాదాయ శాఖ అధికారులు వెళ్ళగా వీటిని తీసుకెళ్లేందుకు వీలులేదని గ్రామస్తులు అడ్డగిం చారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే బుధవారం రాత్రి ఎస్పీ గ్రామానికి చేరు కొని సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతన్ ఆర్డీవో మహేష్ గ్రామానికి వచ్చి రాత్రంతా గ్రామస్తులతో సంప్రదింపులు జరిపి ఈ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులతో ఒప్పించి అక్కడ ఉన్న విగ్రహాలు ఆభరణాలు క్షేత్రానికి తీసుకు వెళ్లి పూజలు ప్రారంభించారు. దీంతో ఎటువంటి గొడవలు జరగకుండా ఈ కార్యక్రమాన్ని ప్రశాంతం గా నిర్వహించే విధంగా జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఆర్డిఓ , ధర్మవరం పెనుగొండ డిఎస్పీలు , స్పెషల్ బ్రాంచ్ ,పోలీస్ అధికారులు, రెవిన్యూ అధికారులు సమన్వయంతో కాటి కోటేశ్వర ఉత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో భక్తులు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# రోగులకు అవసరమైన డ్రగ్స్, సర్జికల్స్ అందుబాటులో ఉంచాలి

**- ఫార్మసిస్టులు మందుల కొరత రాకుండా చూసుకోవాలి - జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి,**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అవసరమైన డ్రగ్స్, సర్జికల్స్ ఖచ్చితంగా అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని శారద నగర్ లో ఉన్న ఏపీఎంఎస్ఐడిసి సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన మందుల సరఫరాలో ఎలాంటి లోటు ఉండరాదన్నారు. క్షేత్రస్థాయిలో ఆసుపత్రులకు కావాల్సిన అన్ని రకాల మందులకు సంబంధించి ఆన్లైన్ లో ఇండెంట్ పెట్టుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క ఫార్మాసిస్టులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ పరిధిలోని ఆసుపత్రులలో ప్రతిరోజు తనిఖీ చేసి అవసరమైన ఇండెంట్ ఇవ్వాలన్నారు. సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుంచి సమయానికి మందులు రాలేదు అనేది ఎక్కడా రాకూడదని, షెడ్యూల్ పెట్టుకొని ఆసుపత్రులకు మందులు సరఫరా చేయాలని, ఇందులో ఎలాంటి అంతరం రాకూడదన్నారు. ఆసుపత్రులలో ఫార్మాసిస్టులు, డాక్టర్లు ఇంటరాక్ట్ కావాలని, కావాల్సిన మందులు అడగాలన్నారు. జిజిహెచ్ పరిధిలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఎంత మం ది ఫార్మాసిస్టులు అవసరమవుతుందో స్టడీ చేయాలని, జిజిహెచ్ లో 22 మంది ఉండగా, కొందరిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి నియమించేలా చూడాలన్నారు. ఫార్మాసిస్టులు ఎక్కడా మందులు కొరతా రాకుండా చూసుకోవాలని, సరిగ్గా పనిచేయని ఫార్మాసిస్టులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్లైన్లో 740 రకాల మందులు ఉన్నాయని, ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులోకి తీసుకొచ్చే బాధ్యత ఫార్మాసిస్టులదే అన్నారు. ఏపీఎంఎస్ఐడిసి, ఫార్మాసిస్టుల మధ్య సమాచారం ఉండాలని, అందరూ సమయానికి తగ్గట్టుగా పని చేయాలన్నారు. జిజిహెచ్ పరిధిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉన్నా కూడా వేరువేరుగా ఉన్నాయని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి కూడా ప్రత్యేకంగా ఐడి క్రియేట్ చేయాలని, ఇందుకు సంబంధించి హెల్త్ సెక్రెటరీకి లెటర్ రాయలన్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ ఎడి రమేష్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ శ్రీనివాస నాయక్, ఫార్మసిస్టులు ఓబయ్య, ఫయాజ్, చంద్రశేఖర్, ఫార్మసీ మెడికల్ ఆఫీసర్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ ఘంటసాల కళామందిర్‌లో మహాశివరాత్రి పూజలు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి సందర్భంగా స్థానిక ఇందిరా పార్కులో ఉన్న పద్మశ్రీ ఘంటసాల కళామందిర్ లో ఘంటసాల అభిమానులు కళాకారులు శివపార్వతుల కు పూజ కార్యక్రమాలు నిర్వహించి



అనంతరం కళాకారులు భక్తి పాటలు, పౌరాణిక పద్యాలు పాడి వినిపించారు. పద్మశ్రీ ఘంటసాల శివునిపై ఎన్నో పాటలు పడి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అటువంటి మహా గాయకుడి కళామందిర్ ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషకరమని కళాకారులు పేర్కొన్నారు. ఈ మందిరాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రతి పండుగలకు శుభకార్యలకు కార్యక్రమాలు నిర్వహించే దిశగా ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి లోకేష్, జిల్లా వినియోగ వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిష్టప్ప, ఎంఈఓ గంగప్ప ,ఏం ఆంజనేయులు, అంజప్ప, చలపతి, శ్రీనివాసులు, ఎం ఎ ఆంజనేయులు, నారాయణప్ప, తదితరులు కళాకారుల అభిమానులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# రాజీలేని పోరాటయోధుడు చంద్రశేఖర్ ఆజాద్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాజీలేని స్వాతంత్ర్య పోరాట యోధుడు, అమరవీరుడు చంద్రశేఖర్ ఆజాద్ 95వ వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో అనంతపురం టవర్ క్లాక్ వద్ద చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి ఏఐడిఎస్ఓ నాయకులు పుష్పాంజలి అర్పించారు. ఏఐడీఎస్ఓ నగర అధ్యక్షులు చరణ్ రాజ్, నగర కార్యదర్శి చరణ్ తేజ్ ప్రసంగిస్తూ చంద్రశేఖర్ ఆజాద్ కలలుకన్న దోపిడీ లేని సమజం ఇంకా రాలేదని, విద్యా వ్యాపారీకరణ, నిరుద్యోగం, ధరల పెరుగుదల, పసి పిల్లలు, అమ్మాయిల పై అత్యాచారాలు వంటి సమస్యలు పెరుగుతున్నాయని, యువతలో నైతిక విలువలు పతనం కావడానికి , అత్యాచారాలకు మూల కారణం అశ్లీలత ,మత్తుపదార్థాలు, మద్యం మాదకద్రవ్యాలే కారణమని వీటిని ప్రభుత్వాలు అరికట్టాలని అన్నారు . చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్, అల్లూరి, నేతాజీ పోరాటల స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు, ప్రజలు అందరూ ముందుకు వచ్చి ఐక్యంగా ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐడీఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి ఇ. మహేష్, అనంతపురం జిల్లా నాయకులు %దీ%.సురేష్, ఎం.మహేష్ బాబు, మహమ్మద్, ఏఐడీఎస్ఓ నగర అధ్యక్షులు ఎం. చరణ్ రాజ్ , కార్యదర్శి యస్.చరణ్ తేజ్ పాల్గొని ప్రసంగించారు. చంద్రిమ, నాని తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలను అరికట్టాలి



**- బాల్య వివాహాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురము మేజర్ న్యూస్:** జిల్లాలో బాల్య వివాహాలు ఒక్కటి కూడా జరగకుండా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి కౌమార బాలికల సాధికారత మరియు బాల్య వివాహాల నిషేధం కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల వివాహాల నిర్మూలనపై క్షేత్రస్థాయిలో గ్రామస్థాయి కమిటీ సమావేశాలకు ఐసిడిఎస్ పిడి, సిడిపిఓలు హాజరై అక్కడి నుంచి ఫీడ్ బ్యాక్ తెలియజేయాలన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీపై హెల్త్ ఎడ్యుకేటర్స్ లతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో మొత్తం 10 మంది హెల్త్ ఎడ్యుకేటర్స్ ఉండగా, వారు మెడికల్ అధికారులతో కలిసి వచ్చే నెలలో ప్రతి పీహెచ్సీ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆడపిల్లలను రక్షిద్దాం.. కూతురు అంటే ఒక ఆణిముత్యం.. అనే పోస్టర్లను కలెక్టరేట్ లోని డిస్ ప్లే బోర్డులో పెట్టాలన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీకి సంబంధించి జిల్లాలోని 70 పిహెచ్సిల పరిధిలో 100 మంది డాక్టర్లు ఉండగా, వారు ఇళ్ల తనిఖీ చేయాలన్నారు. జిల్లాలో 3,423 మంది గర్భవతులు ఉండగా, వాళ్ల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది, ఎలాంటి సలహాలు ఇచ్చారు, హైరిస్క్ ఎంతమంది ఉన్నారు అనేది వివరాలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని ఆలయాల్లో, చర్చిలలో, మసీదుల్లో జరిగిన పెళ్లిళ్ల వివరాలపై నివేదిక అందించాలని ఎండోమెంట్ అసిస్టెంట్ డైరెక్టర్, డిఎండబ్ల్యూఓని ఆదేశించారు. బాల్య వివాహాలకు సంబంధించిన డేటాను ప్రతినెలా ఇవ్వాలని ఆదేశించారు. బాల్య వివాహాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అడ్డుకున్న బాల్య వివాహాలకు సంబంధించిన అమ్మాయిలకు స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన కల్పించాలని, నైపుణ్య పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో లక్ష్యం మేరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జాబ్ మేళాలకు సంబంధించిన పూర్తి స్థాయి ఆన్ లైన్ పోర్టల్ వివరాలు, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలకు సంబంధించి అన్ని శాఖల నుంచి నివేదికలను అందించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో మంచి నినాదాలతో వాల్ రైటింగ్స్ వేయించాలని జడ్పి సిఈఓకి సూచించారు. అలాగే కేజీబీవీలు, ప్రతి పాఠశాలల గోడలపై వాల్ రైటింగ్స్ వేయించాలని విద్య, సమగ్ర శిక్ష అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు ఏం చేయొచ్చు అనేదానిపై మరిన్ని సూచనలు అందజేయాలన్నారు. పోలీస్ శాఖ నుంచి బైండోవర్ డేటా అందించాలన్నారు. ప్రతినెలా డ్రాపౌట్స్ రిపోర్ట్స్ ఇవ్వాలని, డ్రాపౌట్స్ నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు అనేదానిపై నివేదికలు అందజేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలకు సంబంధించి కాపాడిన పిల్లలను 15 రోజులకు ఒకసారి మహిళా సంరక్షణ కార్యదర్శి తనిఖీ చేయాలని, ఇందుకు సంబంధించిన దాఖలాలను సచివాలయంలో, పోలీస్ స్టేషన్ లలో పెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి బియన్.శ్రీదేవి, డిసిపిఓ మంజునాథ్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డివిఈవో వెంకటరమణ నాయక్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, ఎండోమెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆదిశేష నాయుడు, స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, జన శిక్షణ సంస్థ అధికారి సౌదాగర్, రెడ్స్ భానుజా, మెప్మా పిడి, డిప్యూటీ డిఈఓ, ఆర్డీటీ ప్రతినిధి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# చిల్లవారిపల్లెలో శివరాత్రి సందర్భంగా ఘర్షణ

**తాడిమర్రి మేజర్ న్యూస్** తాడిమరి మండలంలోని చిల్లవారి పల్లి గ్రామంలో మహాశివరాత్రి పురస్కరించుకొని జరిగే ఉత్సవాలు జాతర సందర్భంగా తెల్లవారి పల్లి గ్రామంలో బుధవారం నాడు రాత్రి ఘర్షణ చోటుచేసుకుంది ఈ ఘర్షణ పూజ విషయంలో రెండు వర్గాల మధ్య గతంలో జరిగిన ఘర్షణలను దృష్టిలో ఉంచుకొని పోలీసులు ఎంతటి బందోబస్తు భద్రత ఏర్పాట్లు చేసిన బుధవారం ఈ ఘర్షణ చోటుచేసుకుంది తెల్లవారి పల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి పూజ చేసే అవకాశం దక్కలేదని చిలవారిపల్లి గ్రామ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు ఈ ఘర్షణకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు ఆలయ అర్చకుడి నియామకం ఎండోమెంట్ వారి ఆధ్వర్యంలో జరిగింది నూతన అర్చకుడిగా చెలకొండయ్యపల్లి గ్రామానికి చెందిన జిల్లా నాగేశ్వరయ్య ను ఎండోమెంట్ డీఈవో నరసింహారాజు వివో విఆర్ వెంకటేష్ ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి ఆధ్వర్యంలో చిల్లర కొండయ్య పల్లి మాజీ ఎంపీపీ గొడదెల రాజశేఖర్ మాజీ కన్వీనర్ కొణిదెల సాయి సమక్షంలో నియమించారు ఈ నేపథ్యంలో స్వామివారికి సంబంధించిన వెండి ఆభరణాలు నాగ పడగలను గతంలో పనిచేస్తున్నటువంటి అర్చకుడైన అశోక్ శాస్త్రి అందరి ఆధ్వర్యంలో వాటిని ఎండోమెంట్ వారికి సమర్పించారు అదే తరుణంలో చిల్లవారి పల్లి గ్రామంలో ఉన్నటువంటి జిల్లా అంటే నల్లపు గంగిరెడ్డి జాన గాని ఉరుముల దాసగానిపల్లి ఏడు కాపుల వారికి సంబంధించిన ఉత్సవ గుర్రాల ప్రతిమలను ఊరేగింపు కోసం అందరి అంగీకారంతో పోలీసువారి సమక్షంలో రెవెన్యూ ఎండోమెంట్ ఆధ్వర్యంలో బొలెరో వాహనంపై మూడు గుర్రాలను తీసుకెళ్లడానికి



సిద్ధమవగా అయితే చిల్లవారి పల్లి గ్రామస్తులు ఆ వాహనాన్ని అడ్డుకున్నారు గుర్రాల ప్రతిమలను తీసుకొని పోతే పెట్రోల్ పోసుకుని తగలబెట్టుకుంటామని కొందరు మహిళలు హెచ్చరించారు ఈ సందర్భంగా మహిళలు పెట్రోలు ఒంటిపై పోసుకోవడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని వారిని అదుపులో తీసుకున్నారా కొంతమంది ప్రజలు బొలెరో వాహనాన్ని అడ్డుకొని రాళ్లతో కట్టెలతో దాడి చేసి వాహనాన్ని ధ్వంసం చేశారు ఈ ఘర్షణలో వాహన డ్రైవర్ కు అందులో ఉన్నవారికి గాయాలయ్యాయి దీంతో పోలీసులు స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు గుర్రాల ప్రతిమలను వెనక్కి తీసుకొని యధావిధిగా ఉన్న స్థానంలో ఉంచారు తర్వాత ఎలాంటి ఘర్షణలు జరగకుండా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు.

## నాట్యం అనేది భగవంతుడు ఇచ్చిన వరం

**ధర్మవరం మేజర్ న్యూస్:** నాట్యం అనేది భగవంతుడు ఇచ్చిన ఒక వరం లాంటిదని పట్టణ ప్రముఖులు, ప్రముఖ ధాత సంధా రాఘవ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి దేవస్థానంలో నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తొలుత కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని మానస నృత్య కళా కేంద్రంలో శిక్షణ పొందిన 20 మంది చిన్నారుల యొక్క నృత్య ప్రదర్శన గురువు మానస ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గురువు మానస మాట్లాడుతూ హిందూ సంస్కృతి కళాకారులుగా, మా వంతుగా నాట్యము, నృత్య ప్రదర్శన చేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలు, రాష్ట్రాలలో మా నాట్య ప్రదర్శనను నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి చందా రాఘవ తో పాటు జింకా పురుషోత్తం, దేవస్థానం అర్చకులు ధనుంజయ చేతుల మీదుగా గురువు మానసను ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్నారులకు మెమొంటోస్ని ఇస్తూ అభినందించారు.

## నేడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

**ధర్మవరం మేజర్ న్యూస్:** ఇళ్లులేని పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు సీపీఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దర్నాలో ఇళ్లు లేని పేదలు, సీపీఐ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## పోసాని మురళీకృష్ణ అక్రమ అరెస్టు దారుణం

**- వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి ఆనంద రంగా రెడ్డి.**



**మడకశిర, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ,అక్రమ అరెస్టులతో వైయస్ఆర్సీపీ పార్టీ నాయకులను వేధింపులకు గురి చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి పేర్కొన్నారు. స్థానిక పట్టణంలోని గురువారం ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పోసాని కృష్ణ మురళిను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని, ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు . ప్రజలు స్వేచ్ఛగా, భక్తిశ్రద్ధలతో పండుగలను జరుపుకొనే పరిస్థితి కూటమి ప్రభుత్వం లో లేదన్నారు. నాయుకుల అక్రమ అరెస్టులతో ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ,భయభ్రాంతులకు గురిచేస్తోందన్నారు. పోసాని రాజకీయాలకు దూరంగా ఉంటున్నానని ప్రకటించినప్పటికీ అతన్ని ప్రభుత్వం వేధించడం దారుణమని వైయస్సార్సీపి అధికార ప్రతిని ధి ఆనంద రంగారెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు.

## పిల్లల్లో శాస్త్రీయ అవగాహనపై నేడు సదస్సు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జెవివి నగర కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం, జన విజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు సమతాగ్రం వద్దనున్న రాధా స్కూల్ ఆఫ్ లర్నింగ్ లో "పిల్లల్లో శాస్త్రీయ అవగాహనపై" సదస్సును నిర్వహిస్తున్నట్లు నగర అధ్యక్షులు ముక్కర రామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణతో ప్రారంభమవుతున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్కేయూ రెక్టార్ ప్రొ జి.వెంకట నాయుడు హాజరవుతారన్నారు.ఆయనతో పాటు వక్తలుగా కార్డియాలజిస్ట్ డాఎం.వంశీకృష్ణ రిధి హార్ట్ అండ్ స్కిన్ కేర్ హాస్పిటల్ అనంతపురం,మాజీ ఎమ్మెల్సీ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాఎం.గేయానంద్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.వక్తుల అభిప్రాయాలతో పాటు విద్యార్థులు తయారుచేసిన సైన్సు ప్రయోగాలు కూడా కార్యక్రమంలో భాగంగా ఉంటాయని ఆయన అన్నారు.

## నేడు గుత్తి డిప్యూటీ డీఈఓ పదవీ విరమణ



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** పెద్దపప్పూరు మండల విద్యాశాఖ అధికారి-1 గా పనిచేస్తూ గుత్తి డిప్యూటీ డీఈఓ గా పనిచేస్తున్న హెచ్. శ్రీదేవి శుక్రవారం పదవీ విరమణ పొందనున్నారు. డిప్యూటీ డీఈఓ అనంతపురం, తిరుపతిలో బీఎస్సీ, బిఈడి పూర్తి చేశారు. 1987 సెప్టెంబర్లో ఏపీపీఎస్సీ గ్రూప్-4 పరీక్ష రాసి జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించి హిందూపురంలోని ఎన్ ఎఫ్ జి ఆఫీస్ లో ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత 1990 మేలో స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది ధర్మవరం గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో జాయిన్ అయ్యారు. 2005 అక్టోబర్ లో హెడ్మాస్టర్ గా పదోన్నతి పొందారు. అదేవిధంగా 2023 జూలైలో పెద్దపప్పూరు మండల విద్యాశాఖ అధికారి గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. అదేవిధంగా అదే ఏడాది నవంబర్లో గుత్తి డిప్యూటీ డీఈఓ ( ఎఫ్ఎసి) గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తన ఇది నిర్వహణలో బాగా పనిచేస్తున్నందుకు ఉన్నతాధికారులు గుర్తించి రెండు ఉత్తమ అవార్డులు కూడా ఇవ్వడం జరిగింది. తన ఉద్యోగ సర్వీసులు మొదటినుంచి ఆఖరి వరకు ఒక చిన్న మెమో, షోకాజ్ నోటీస్ తో పాటు ఎలాంటి క్రమశిక్షణ చర్యలు లేకుండా విద్యులు నిర్వర్తించారంటే ఎంత బాధ్యతగా పనిచేశారు అర్థం చేసుకోవచ్చు. ఈ అధికారిణి ఎంత నిబద్ధతగా పనిచేస్తున్నారంటే తన పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి చేస్తాము అని చెబితే తనకు అలాంటివి ఏమీ వద్దని చెప్పడం గొప్ప విశేషం. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈఓ శ్రీదేవి మాట్లాడుతూ..... తన ఉద్యోగ సర్వీసులో మొదటి నుంచి ఇప్పటివరకు సహకరించిన విద్యాశాఖ అధికారులు, ఉద్యోగులు, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఆసుపత్రి ప్రాంగణంలో గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్న విషయాన్ని తెలుసుకున్న స్థానికులు సమాచారాన్ని వైద్యులకు అందించారు. దీంతో పరిశీలించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని శాంతినగర్ బోర్డు వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గౌరవ గార్డెన్స్ సమీపంలో నివాసం ఉంటున్న మనోహర్ (55) అనే రిటైర్డ్ రైల్వే ఉద్యోగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మద్యం మత్తులో ఉన్న ఆటోడ్రైవర్ ద్విచక్ర వాహనాన్ని వేగంగా వచ్చి ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో తీవ్రంగా గాయపడిన అతనిని నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. అతని కృతికి రైల్వే ఉద్యోగులు నివాళులు అర్పించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వెరిఫికేషన్ మాటున వ్యాపారం చేస్తున్న ఉద్యోగులను సస్పెండ్ చేయాలి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వికలాంగుల పింఛను పొందుతున్న వాళ్లు వెరిఫికేషన్ విషయంలో డాక్టర్లు పారదర్శకంగా పాటించాలి. 15వేలు,10వేలు, మరియు 6 వేల పింఛన్ పొందుతున్న వికలాంగులం దరికీ అనంతపురంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో రీ వెరిఫికేషన్ చేస్తున్న సందర్భంగా డాక్టర్లు అందరూ కూడా పారదర్శకంగా వెరిఫై చేయాలని ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్, హరినాథ్ రెడ్డి తెలిపారు. ఎక్కువగా మాట, వినికిడి లోపం గల నిజమైన వికలాంగులకు కూడా దళారులు ఆశ చూపి పదివేల నుంచి 20వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. అలాంటి దళారులను ఎవరు కూడా నమ్మి మోసపోవద్దని తెలుపుతున్నాను. అలా డబ్బులు తీసుకున్న వారి వివరాలను సేకరించి దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం పోలీస్ స్టేషన్లలో కేసు పెట్టి %ఖీ×=% కూడా నమోదు చేయడం జరుగుతుంది. నిజంగా వికలాంగత్వం ఉన్నవారి పింఛన్లను ఏ డాక్టర్ కూడా తీసివేయడం జరగదు అమాయకులైన వికలాంగులకు ఈ దళారులు మభ్యపెట్టి మీరు డబ్బులు ఇస్తేనే పింఛన్ ఉంటుంది లేకపోతే ఉండదు అని చెప్పే వాళ్ళ మాటలకు ఏ వికలాంగులు కూడా నమ్మవద్దని అలా ఎవరైనా చెబితే వెంటనే అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్నెంట్ ని గాని, స్వయంగా కలిసి ఫిర్యాదు చేయవచ్చు. హరినాథ్ రెడ్డి కో-ఆర్డినేటర్ ఉమ్మడి అనంతపురం జిల్లా డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పెన్నహోబిలం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఉరవకొండ మండలం మూల గారి పల్లి గ్రామానికి చెందిన వన్నూరు స్వామి అనే వ్యక్తి చికిత్స పొందుతూ నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందాడు. వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అతను తన స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఒక్కసారిగా మరో ద్విచక్ర వాహనం వేగంగా వచ్చే ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు నగరంలోని ఓ ప్రైవేటు వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### కుటుంబాన్ని ఆదుకోవాలి

మృతి చెందిన వన్నూరు స్వామికి భార్యతో పాటు నలుగురు కుమార్తెలు ఉన్నారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అతను రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో అతని కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరారు. నలుగురు కుమార్తెలు ఎలాంటి ఆధారం లేకుండా ఎలా జీవిస్తారని ప్రతి ఒక్కరూ కన్నీరు మున్నీరుగా విలపించారు. రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతిపై చిన్నారులు తల్లడిల్లి పోయారు. వారిలో ఒకరు వికలత్వం కలిగిన వారిగా వారి పరిస్థితిపై ప్రతి ఒక్కరూ చలించిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అండగా నిలవాలని కోరుతున్నారు.



# దళితుల భూమిని దళితులకు అప్పగించండి

### – ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలో కడదరకుంట గ్రామంలో దళితుల భూమిని దళితులకు అప్పగించాలని ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటిరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ కూడేరు ఎంఆర్ఓ ఆఫీస్ లో దళితుల భూమి సమస్యలు పైన రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. అంతేగాక ఈ భూమి సమస్య పైన ఓ పత్రికా విలేకరి వార్త రాయగా ఆ విలేకరి పైన క్తేసు నమోదు చేయించడం బాధాకరం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూడేరుకు ఇటివల కాలంలో ట్రైనీ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కలెక్టర్ బి. వినూత్న కు దళితుల భూమి సమస్యను వివవరించామన్నారు. విచారించి న్యాయం చేస్తామని ట్రైనీ కలెక్టర్ హామీ ఇచ్చారనీ, నిబంధనలకు విరుద్ధంగా ఎవరూ ప్రవర్తించవద్దని ట్రైనీ కలెక్టర్ చెప్పారనీ ఆయన వివరించారు. అలాగే దళితుల పైన దాడులు జరిగితే వెంటనే స్పందించి అరికట్టాలని ఆయన కోరారు. బాధితులతో కలిసి ఎస్సీల పై దాడులు చేసి భూ సమస్యలు సృష్టించిన వారి పైన చర్చించి దళితులకు న్యాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చారనీ ఆయన పేర్కొన్నారు. దళితుల భూ సమస్యను పరిష్కరించడంలో ఆలస్యం చేస్తే దశల వారిగా ఉధ్యమిస్తామని దండోరా జిల్లా సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామి రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. దళిత గిరిజనలకు అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు హనుమంతు, ఎమ్మెస్ఎఫ్ నాయకులు నాగేష్, దళిత జిల్లా నాయకులు మీనుగ రామాంజనేయులు, ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, ఫోరం నాయకులు కిష్టప్ప, వెంకటేశులు, రామచంద్ర ఆదిలక్ష్మి, రమేష్ పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా రవీంద్రబాబు(రవితేజ)

### – అడ్వైజర్ కమిటీ చైర్మన్‌గా ఉప్పల్ లక్ష్మణ్, నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా ఏ రవీంద్రబాబు (రవితేజ) ఎన్నికయ్యారు అడ్వైజర్ కమిటీ చైర్మన్ గా ఉప్పల్ లక్ష్మణ్ వైస్ చైర్మన్ లగా బిఎస్ ఎస్ శశి జి ఎస్ రాజు సభ్యులుగా కేశవ రమేష్ పి వెంకటేశ్వరరావు జనరల్ సెక్రెటరీగా ఆర్ వి సూర్యనారాయణ రెడ్డి ఉపాధ్యక్షులుగా వి సత్యనారాయణ (విజయవాడ) ఏ సత్యనారాయణ (విజయనగరం) కె రామ చంద్రారెడ్డి ( అనంతపురం) కార్యదర్శులుగా ఎన్ లక్ష్మీపతి( చిత్తూరు) వీ కృష్ణ( విశాఖపట్నం) సునీల్ కుమార్ ( కర్నూలు) ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా భూసా నాగేశ్వరరావు( నరసరావుపేట) జి శివకుమార్( విజయవాడ) టి రామాంజనేయులు (గుంటూరు ) కార్యవర్గ సభ్యులుగా ఎం ఎల్లారెడ్డి కె లలిత కుమారి ఈ కంద స్వామి జేవియర్ గోపాల్ వర్మ కె మురళీకృష్ణ ఏ శ్రీనివాసులు ఎస్ లక్ష్మణరావు ఈ బాలచంద్ర బొమ్మిశెట్టి మోహన్ బి సుదీర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మంగళవారం అన్ని జిల్లా కమిటీలతో జూమ్ సమావేశాన్ని నిర్వహించగా అన్ని జిల్లాల కమిటీలు రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ప్రభుత్వం అక్రిడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేసి యూనియన్లకు ప్రతినిధులకు అవకాశం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులందరకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని చిన్న పత్రికలకు ప్రాధాన్యత కల్పించాలని హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించాలని నూతన కమిటీ తీర్మానం చేశారు ఈ సందర్భంగా అడ్వైజర్ కమిటీ చైర్మన్ ఉప్పల్ లక్ష్మణ్ మాట్లాడుతూ 32 సంవత్సరాలుగా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్టు సమస్యలపై ప్రభుత్వాలకు ప్రజాప్రతినిధులకు తెలియజేస్తూ పరిష్కారం చేసిన ఘనత జాప్ కు దక్కుతుందన్నారు ఈ నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రబాబు మాట్లాడుతూ రానున్న కాలంలో రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ మంజూరుకు కృషి చేస్తామన్నారు జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి అందరికీ ఆమోదం యోగమైన విధంగా ఇళ్ల మంజూరుకు హెల్త్ రాయితీలు విద్యాసంస్థల్లో రాయితీలు కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు.



# జీ తెలుగు బ్యాక్ టు బ్యాక్ వినోదం

### – మార్చి 1 నుండి 3 వరకు వరుసగా సూపర్ హిట్ సినిమాలు

### – ప్రేక్షకులను అలరించనున్న సంక్రాంతికి వస్తున్నాం, లక్ష్మీ నివాసం

అనంతపురం, మేజర్ న్యూస్ : బ్యాక్ టు బ్యాక్ వినోదంతో మార్చి 1 నుండి 3 వరకు జీ తెలుగు ప్రేక్షకులకు మరింత వినోదం పంచబోతున్నట్లు జీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి ఒకటి నుండి వరుసగా సంక్రాంతికి వస్తున్నాం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా, సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్, లక్ష్మీ నివాసం ప్రేక్షకుల ముందుకు రాబోతుందని తెలిపారు. సంక్రాంతికి వస్తున్నాం మార్చి 1న శనివారం సాయంత్రం 6 గంటలకు, మార్చి 2న ఆదివారం సాయంత్రం 6 గంటలకు నటులు శ్రీకాంత్,రోజా,రాశి డైరెక్టర్ అనిల్ రావిపూడి తో ఈ ఆదివారం సాయంత్రం సూపర్ సీరియల్ చాంపియన్షిప్ ప్రారంభిస్తారు అన్నారు. మార్చి 3న సోమవారం రాత్రి 7 గంటలకు సరికొత్త సీరియల్ లక్ష్మీ నివాసం ప్రారంభమవుతుందన్నారు. వరస సూపర్ హిట్ సినిమాలు, సరికొత్త కాన్సెప్టతో నాన్ ఫ్యాక్షన్ షోలతో జీ తెలుగు మరో ట్రిపుల్ బోనంజాను ప్రేక్షకులకు అందిస్తుందని కావున ప్రతి ఒక్కరూ తప్పకుండా ప్రసారాలను వీక్షించి జీ తెలుగు ను ఆశీర్వదించాలని కోరారు.







# హర హర మహాదేవా... శ్రీ రామలింగేశ్వర

## నేత్రపర్వం జరుట్ల రామలింగేశ్వర స్వామి రథోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలు స్వామి రథోత్సవాన్ని పురస్కరించుకొని హరోం హర శంభో శంకర.. హర హర మహాదేవా రామలింగేశ్వరా అన్న ఓంకార నాదంతో మార్మోగాయి. మాఘ బహుళ చతుర్దశి గురువారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలం జరుట్ల రాంపురంలో రామలింగేశ్వర స్వామి రథోత్సవం వేలాదిగా తరలివచ్చిన భక్తజన జన సందోహం నడుమ వైభవంగా నిర్వహించారు. దేవదాయ ధర్మదాయ సమూహ ఆలయ కార్యనిర్వాణాధికారి అంగదాల కృష్ణయ్య పర్యవేక్షణలో అర్చకులు ఎస్ ఎం నాగరాజా స్వామి, ఎస్ ఎం రాజేంద్రప్రసాద్ స్వామి, ఎస్ఎం మంజునాథ్ స్వామి వేకువ జామునే లింగ రూపంలో ఉన్న రామలింగేశ్వరునికి విశిష్ట పూజలు జరిపారు. మహా శివునికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, బిల్వ పత్ర అలంకరణ వంటి విశేష పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.
ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన రామలింగేశ్వరుని దర్శనార్థం భక్తాదులు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఉత్సవాల్లో భాగంగా రామలింగేశ్వరునికి అభిషేక అర్చనలు, రథ సంప్రోక్షణ, కలశ స్థాపన, హెూమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
సాయంత్రం నిర్దేశిత సమయం 4.35 నిమిషాలకు స్వామివారిని వేద మంత్రోక్షరణ నడుమ భాజా భజంత్రీల తో ఊరేగింపుగా తీసుకొచ్చి మహారథంపై కొలువు దీర్చారు. అనంతరం భక్తజన జన సందోహం నడుమ మహా రథాన్ని ఆలయ పురవీధుల వెంబడి లాగి తిరిగి యధా స్థానానికి చేర్చారు.
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి జరిగిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహెూత్సవాన్ని వీక్షించేందుకు నియోజకవర్గంలో నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వేలాదిగా భక్తజనం పాల్గొన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా ట్రైనీ డి.ఎస్.పి అష్రాఫ్ అలీ, ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్, పర్యవేక్షణలో ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు తన సిబ్బందితో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు.







## ఘనంగా సైన్స్ ఫేర్ కార్యక్రమం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురంలో ఆల్ -హీరా స్కూలో కరస్పాండెంట్ పీఎం రేయాజుల్లా ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు వారి యొక్క ప్రతిభను చాటుతూ వివిధ రకాల కళా రూపంలో చంద్రయాన్ 3, హైడ్రో ఎలక్ట్రిసిటీ, నీటి కాలుష్యం, వాయు కాలుష్యం, రెయిన్ హార్వెస్ట్, జెసిబి, చార్మినార్, సోలార్ ఎనర్జీ, థర్మల్ పవర్ ప్లాంట్, మొదలైనవి విద్యార్థినీ విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ గంగప్ప, ప్రైవేటు పాఠశాలల జిల్లా అధ్యక్షుడు ఎస్ రియాజ్, విశిష్ట అతిథులుగా మావోలన సలీం సబ్, ఇబ్రహీం సాబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు ఏర్పాటుచేసిన వాటిని సందర్శించి వారి ప్రతిభను గుర్తించి విద్యార్థినీ విద్యార్థులకు మెమెంటోలు మెడల్స్ తో అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఆల్ హీరా స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తల్లికి వందనం పథకం

## వెంటనే అమలు చేయాలి

### నిరుద్యోగులకు రూ.4వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలి




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకం అమలు నిరుద్యోగ భృతి నాలుగు వేల రూపాయలు ఇవ్వాలని పిడిఎస్యు ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు. కణేకల్ పట్టణంలో పీడీఎస్యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ విద్యా రంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు. కణేకల్ పట్టణంలో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నాశనం చేశాయని వారు పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న ఇంతవరకు విద్యార్థులకు అందాల్సినటువంటి తల్లికి వందనం స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ అదేవిధంగా హాస్టల్ విద్యార్థులకు మేస్చార్జిలో పూర్తిస్థాయిలో అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం వల్ల ప్రభుత్వ విద్య పూర్తిగా సర్వనాశనం అయిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ ఏ మూలకు సరిపోదని రాష్ట్ర ప్రభుత్వం అయినా విద్యారంగానికి 30% బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చేయాలని కోరారు. రాయల సీమ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నూతన జాతీయ విద్యా విధానం వల్ల వివిధ రాష్ట్రాలలో ఉండే యూనివర్సిటీలపై కాలా రాస్తూ యుజిసికి అప్పజెప్పడం సరైన నిర్ణయం కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల యూనివర్సిటీలపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్న హక్కులు కోల్పోయి విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం అధ్యక్షులు మహీంద్రా, శ్యామ్ ప్రసాద్, సురేష్, శర్మస్, గంగరాజు, ఆనంద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం






**కనేకల్లు, మేజర్ న్యూస్ :** పట్టణం లోని సంజయ్ నగర్ లో ఆర్ డి టి సంస్థ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఏటీఎల్ వెంకటేశులు, సి ఓ హనుమంతు, సిబిటి దయానిధి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ, ప్రభుత్వ వెటర్నరీ సిబ్బంది రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టాలి, ఆడపిల్లల్ని మగ పిల్లలతో సమానంగా చదివించాలి, సంస్థ సంఘాలు బాగా జరుపుకోవాలని అనే అంశాల పైన వివరించారు. ఈ కార్యక్రమంలో సంజయ్ నగర్ సిడిసి లు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహణ,

### ట్రస్ట్ చైర్మన్ తుపాకుల భారతి..



**కూడేరు మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భారతి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య సేవలు గత కొన్ని నెలలుగా కూడేరు మండల వ్యాప్తంగా కంటి చూపు సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద ప్రజల కొరకు ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతున్నది, ఈ ఉచిత కంటే వైద్య సేవలను కడప జిల్లా పుష్పగిరి కంటి ఆసుపత్రి యందు ఉచితముగా ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ షిరిడి సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భారతి విలేకరులకు తెలియజేశారు, వైద్యం కోసం వెళ్లే వారికి ఉచితముగా భోజన వసతి రాను పోను వాహనాల ఖర్చులు సొంతముగా ట్రస్ట్ ఆధ్వర్యంలో మరియు పుష్పగిరి హాస్పిటల్ సూచనల మేరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు, దాదాపు 60 మందికి గాను కంటి వైద్య సేవలు నిర్వహించామని, 45 మంది దాకా వైద్య సేవ కోసం సెలక్షన్ కాగా, 31 మందికి కంటి వైద్య సేవలు ఉచితముగా కడప జిల్లా పుష్పగిరి కంటి వైద్య ఆసుపత్రి యందు నిర్వహించడం జరిగిందని వివాహకులు తెలిపారు, డాక్టర్లు ప్రీతి, అపర్ణ కంటి వైద్య సేవలు నిర్వహించినట్లు కోఆర్డినేటర్ లక్ష్మన్న తెలిపారు. ఈ సందర్భంగా కంటి వైద్య సేవలు నిర్వహించుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ మాకు ఉచితముగా వైద్య సేవలు అందించడం జరిగిందని, కంటి చూపు మాకు బాగా కనబడుతుందని, కళ్లకు అద్దాలు ఆస్పత్రి వారి అందజేయడం జరిగిందని, వివాహకులైన సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుపాకుల భారతికి, కడప జిల్లా పుష్పగిరి కంటి వైద్య సేవ ఆసుపత్రి యాజమాన్యానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంజనీర్‌పై దాడి

### విచక్షణారహితంగా దాడి చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని కెఎఫ్సి సమీపంలో సివిల్ ఇంజనీర్ పవన్ కుమార్ రెడ్డిపై కొందరు విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు బాధితుడు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నగరానికి చెందిన పవన్ కుమార్ రెడ్డి సివిల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. బెంగుళూరు క చెందిన ఫ్యూజన్ అనే కంపెనీ కి నగర శివారులో ఓ ప్రాజెక్టుకు సంబంధించి ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ నేపథ్యంలో ఆ పనికి సంబంధించి 3 లక్షల రూపాయలను చెల్లించాడు. దానికి సంబంధించి బిల్ కూడా అందించారు. సంబంధిత కంపెనీ ప్రతినిధులు తమ కార్మికులతో పనులు కూడా చేశారు. అయితే ఆ పనులకు సంబంధించి పూర్తిస్థాయిలో చేయకుండా అర్ధాంతరంగా నిలిపివేశారు. గతంలో అందించిన బిల్ క సంబంధించి చిన్నపాటి మార్పులు చేసి గతంలో మూడు లక్షల మెటీరియల్ కలిగిన బిల్ కు సంబంధించి 700000 గా మార్చి మొత్తం అమౌంట్ చెల్లించాలని తనపై బెదిరింపులకు దిగారు. అనంతరం గత 15 రోజుల నుంచి తనపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతూ ఫోన్ ద్వారా బెదిరింపులకు దిగారు. గురువారం మధ్యాహ్నం తన ఇంటి వద్దకు వెళ్లి తమ కుటుంబ సభ్యులను పరుష పదజాలంతో దూషించారు. దీంతో తాను సైట్ వద్ద ఉన్నానని తెలపడంతో అక్కడికి చేరుకున్న కిరణ్ తో పాటు, మరో ఐదు మంది తనపై విచక్షణారహితంగా రాళ్లతో కట్టెలతో దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళ అదృశ్యంపై కేసు నమోదు



అదృశ్యమైన మహిళ పఠాన్ అర్షియా( ఫైల్ ఫోటో )

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణంలోని షామీర్ వీధికి చెందిన పఠాన్ అర్షియా అనే మహిళ ఈనెల 26న అదృశ్యమైనట్లు ఆమె భర్త పఠాన్ అమీన్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన మేరకు 26న మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో హర్ష భర్తకు ఫోన్ చేసి తమ్ముడు వచ్చాడు తనని రాయచోటి బస్టాండ్ వరకు డ్రాప్ చేసి వస్తాను అని పేర్కొందని, ఆ తర్వాత ఇంటికి రాలేదని పేర్కొన్నట్లు తెలిపారు. అయితే గత కొంతకాలంగా గాండ్లపెంట మండలం కటారిపల్లి పంచాయతీ గొల్లపల్లి గ్రామానికి చెందిన దివాకర్ అనే వ్యక్తి సెల్ ఫోన్ కు మెసేజ్ చేస్తూ, తరచూ ఫోన్లో మాట్లాడుతున్నట్లు ఆ ఫిర్యాదుల పేర్కొన్నారు. దివాకర్ అనే వ్యక్తిపై తమకు అనుమానం ఉందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో భర్త అమీన్ పేర్కొనడం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

## బావిలో పడి మహిళ మృతి

మడకశిర,మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కనుమ మారెమ్మ దేవస్థానం వద్ద గౌరీపురం గ్రామానికి చెందిన గంగ రత్నమ్మ( 25)అనే మహిళ బావిలో పడి మృతి చెందినట్లు పోలీ సులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గంగ రత్నమ్మకు మతిస్థిమితం లేకపోవడంతో పాటు మూర్ఛ వ్యాధి వస్తుండేదని రెండు రోజుల క్రితం దేవాలయం వద్ద ఉన్న భావి వద్దకు ఆమె వెళ్ళినప్పుడు మూర్ఛ వ్యాధి వచ్చి కాలు జారి బావిలో పడి మృతి చెంది ఉంటుందన్నారు.. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ధ్వంసమైన కార్లు




గుడిబండ మేజర్ న్యూస్: మండల పరిధిలోని జమ్మల బండ రాళ్లపల్లి రహదారి వద్ద గురువారం హిందూపురం నుండి గుడిబండకు వస్తున్న కారు గుడిబండ నుండి మడకశిరకు వెళ్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఎదురెదురుగా ఢీకొనడంతో రెండు కార్లు పూర్తిగా ధ్వంసమైనాయి. ఈ రోడ్డు ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగపోవడంతో ప్రయాణికులు బయటపడ్డారు.

## జీఓ 30 ప్రకారం ఇంటి పట్టాలివ్వండి

### - సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున డిమాండ్



రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రభుత్వం విడుదల చేసిన జీఓ30 ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో, అభ్యంతరం లేని స్థలాల్లో ఇల్లు, బేస్మెంట్ నిర్మించుకున్న నిరుపేదలకు ఇంటిపట్టాలివ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సీపీఎం నాయకులతో కలిసి గురువారం తహసీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన జీఓ నెంబర్ 30 ప్రకారం తక్షణమే ప్రభుత్వ లే అవుట్లలో బెస్మెంట్ పునాదులు, ఇళ్ల నిర్మాణం చేపట్టిన నిరుపేదలకు ఇంటి పట్టాలను క్రమబద్ధీకరించాలని కోరారు. 2008 నుండి ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో కొంతమంది ఆర్థిక ఇబ్బందుల కారణంగా నిర్మాణాలు చేపట్టలేదన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొంతమంది ఆస్థలాలను ఆక్రమించుకుంటున్నారని దీంతో నిరుపేదలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున తహసీల్దార్ వాస్తవాలు గ్రహించి జీఓ నెంబర్ 30 ప్రకారం నిరుపేదలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ సమన్వయకర్త మధు, నాయకులు అంజి, అశోక్, రామంజి తో పాటు ఇళ్ల పట్టాదారులు శైలమ్మ, నరసమ్మ లక్ష్మీదేవి, హనుమంతు, క్రిష్ణానాయక్, నాగరాజు, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చూడడమే లక్ష్యం : సర్పంచ్ నాగలక్ష్మి రాజు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని కొత్త ఎస్సీ కాలనీ నందు గురువారం బుక్కపట్నం మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగలక్ష్మి రాజు ఆధ్వర్యంలో నూతన బోరుబావిని వేయించడం జరిగింది. వారు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో వేసవికాలం రావడంతో నీటి సమస్య లేకుండా చూడడం కోసం నూతన బోరుబావులతోవించడం జరుగుతుందని తెలియజేశారు కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి, యస్. సాదిక్ అలీ, సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.



## శాంతియుత గణేష్ నిమజ్జనానికి సహకరించిన గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులకు ప్రోత్సాహక బహుమతులు

### - జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న నేతృత్వంలో హిందూపురం డి.ఎస్.పి మహేష్ సరికొత్త ఆలోచన...
### - ఐదు గణేష్ ఉత్సవ కమిటీలకు నగదు ప్రోత్సాహకాలు - లేపాక్షి లో శివరాత్రి సందర్భంగా అందజేత





**హిందూపురం మేజర్ న్యూస్:** ప్రతి ఏటా వినాయక నిమజ్జనం సందర్భంగా పలుచోట్ల ప్రమాదాలు చోటు చేసుకుంటూ ఉంటాయి. వీటిని నివారించేందుకు ఆయా గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులకు పోలీసు శాఖ పక్షాన ముందస్తు అవగాహన కార్యక్రమాలు, గట్టి భద్రతా చర్యలను పోలీసులు చేపడుతూ ఉంటారు. ఈ నేపథ్యం లోనే గత ఎడాది సెప్టెంబర్ 13 న హిందూపురం పట్టణంలో జరిగిన గణేష్ నిమజ్జనానికి ముందు జిల్లా ఎస్పీ వి.రత్న నేతృత్వంలో హిందూపురం డి.ఎస్.పి కేవి.మహేష్ మదిలో సరికొత్త ఆలోచన మెదిలింది. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతియుతంగా, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణం వెల్లివిరిసే లా వినాయక నిమజ్జనం జరిగేలా పోలీసు శాఖకు సహకరించిన 5 వినాయక ఉత్సవ కమిటీలకు నగదు ప్రోత్సాహక బహుమతులను మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లేపాక్షి ఆలయంలో డి ఎస్పి మహేష్ నగదు ప్రోత్సాహకాలను ఆయా గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక నిమజ్జనం లో ఎలాంటి



అపశృతులు చోటు చేసుకోకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఒక ఏడాది ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం పూర్తయ్యేందుకు సహకరించిన ఐదు వినాయక ఉత్సవ కమిటీలకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ సహకారంతో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా లేపాక్షి లో జరిగిన కార్యక్రమంలో నగదు బహుమతులు అందజేశామన్నారు. డి బి కాలనీ వల్లభ వినాయక సేవాసమితి కి రూ.15000 మొదటి బహుమతి, కోట ప్రాంతానికి చెందిన విశ్వ వినాయక సేవా సమితికి రెండవ బహుమతి రూ,12,000, డి ఆర్ కాలనీకి చెందిన రాష్ట్రీయ వినాయక సేవాసమితి కి మూడవ బహుమతి,10,000, ఆర్టీసీ కాలనీకి చెందిన గరుడ వినాయక సేవాసమితి కి నాలుగవ బహుమతి, 8000, హస్నాబాద్ కు చెందిన శ్రీ సిద్ధి వినాయక సేవా సమితికి ఐదవ బహుమతి ,5000,, అందజేశామన్నారు. అన్ని గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు ప్రతి ఏటా ఇలాగే శాంతియుతంగా వినాయక నిమజ్జనం జరిగేలా ప్రజలకు, పోలీసు శాఖకు సహకరించాలని డిఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, సిఐలు రాజగోపాల్ నాయుడు, జనార్ధన్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అనధికార బిల్డింగ్ నిర్మాణంతో.. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం..

### - చర్యలకు వెనకడుగు వేస్తున్న మున్సిపల్ అధికారులు
### - కోర్టు ఆదేశాలు తుంగలో తొక్కిన అధికారులు
### - రిటైర్డ్ ఉద్యోగి ఎస్.నరసింహులు ఆవేదన

అనంతపురం విద్య మేజర్ న్యూస్ :



అనధికార బల్డింగ్ నిర్మాణంతో వచ్చే దుమ్ము దూళి కారణంగా ఇంటిల్లిపాది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని పంచాయతీరాజ్ శాఖ రిటైర్డ్ సూపరింటెండిరగ్ ఇంజనీర్ ఎస్.నరసింహులు వాపోయారు. గురువారం తన స్వగృహంలో రిటైర్డ్ సూపరింటెండిరగ్ ఇంజనీర్ ఎస్.నరసింహులు మాట్లాడుతూ.. విద్యుత్ నగర్ 3వ క్రాస్ నందు ఫ్లాట్ నెం.61లో పెరవళి జనార్ధన నాయుడు అనే వ్యక్తి 6 అంతస్తుల బిల్డింగ్ నిర్మాణం అక్రమంగా చేస్తున్నారని, ఈ విషయంపై అనేక సార్లు గ్రీవెన్స్‌లలో అధికారులకు ఎన్ని అర్జీలు పెట్టుకున్నప్పటికీ అధికారులకు ఆ అనధికార బల్డింగ్ నిర్మాణంపై చర్యలకు వెనకడు వేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఆ బిల్డింగ్ నిర్మాణంతో తన ఇంటి 70 అడుగులు, 40 అడుగుల ప్రహరి గోడ, ప్రధాన గేట్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, బిల్డింగ్ నిర్మాణంతో సిమెంట్, మెటల్ వ్యర్థాలు తమ ఇంటిపై పడి పైనున్న వాటర్ ట్యాంక్‌లు తదితర సమాగ్రి పగిలిపోయాయని, వాటి ద్వారా తనకు పూర్తి స్థాయిలో నష్టం వాటిల్లిందని వాపోయారు. ఇదే విషయంపై హైకోర్డును ఆశ్రయిస్తే తనకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం ఆ అనధికార బిల్డింగ్‌పై చర్యలు తీసుకునేందుకు మాత్రం వెనకడుగు వేస్తుండడం చూస్తుంటే.. దేనికి నిదర్శనమో అర్థం కావడం లేదన్నారు. ఆ అనధికార బిల్డింగ్ యాజమాని రోడ్డును కూడా ఆక్రమించి బిల్డింగ్ కడుతున్నాడని, ఎటువంటి నిబంధనలు పాటించకుండా బిల్డింగ్ నిర్మిస్తుంటే మున్సిపల్ అధికారులు మాత్రం ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని తెలియజేశారు. బిల్డింగ్ యజమానికి చట్ట పరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని పంచాయతీరాజ్ శాఖ రిటైర్డ్ సూపరింటెండిరగ్ ఇంజనీర్ ఎస్.నరసింహులు కోరారు.

## టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ జన్మదిన వేడుకలు

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. టీడీపీ నాయకులు, అభిమానులు మండలంలోని అన్ని గ్రామాల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు, నిరుపేదలకు రాప్తాడు డీలర్ల సంఘం ఆధ్వర్యంలో కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, బైటీన్ ప్రసాద్, ఆనంద్ తదితరులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రసన్నాయపల్లి శీనా ఆధ్వర్యంలో గురురాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టు అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాప్తాడు టీడీపీ నాయకులు ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా, ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.



# నేను చెప్పేదే వేదం.. నా మాటే శాసనం..

**– ఫిర్యాదు చేసినా కనిపించని న్యాయం – పోలీసులు పట్ల ప్రజలకు నమ్మకం లేకపాయె..? – జిల్లా ఎస్పీ గారూ.. పరిగి పోలీస్ స్టేషన్ పై కాస్త దృష్టి పెట్టరూ..**

**పెనుకొండ, మేజర్ న్యూస్:** ఆయనకు సినిమాలంటే ఇష్టమో తెలియదు కానీ.. నేను చెప్పేది వేదం చేసిందే శాసనం.. పరిగి మండలం పోలీస్ స్టేషన్ లో ఒక వ్యక్తి మీద ఎన్ని సార్లు బాధితులు కంప్లైంట్ చేసిన కూడా పోలీ సులు ఆ వ్యక్తి పై విచా రణ చేసి ఎటువంటి కేసు నమోదు చేయలేదు. స్టేషన్లో ఉన్న అధికారులు కూడా ఆ వ్యక్తి కి భయపడుతున్నారా ? అన్న ప్రజల్లో బలంగా నాటుకు పోతోంది. బిజీగా ఉండటం వల్ల పట్టించుకోవడం లేదా? విమర్శలు తీవ్రస్థాయిలో గొప్పమంటున్నాయి.



### ఇంతకీ ఆ వ్యక్తి ఎవరు

అతను బిందునగర్ లో రోడ్డు సైడ్ వెల్డింగ్ షాపు పెట్టుకొన్నాడు . మంచి మంచి పరిచ యాలు పెంచుకొని నాకన్నా మంచి మిత్రుడు మీకు దొరకడు.. ప్రముఖ వ్యాపారవేత్తల పేరు మీదుగా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం లోకల్ గా కొద్దిగా పవర్ ఉన్నటువంటి వ్యక్తులతో పరిచయం పెంచుకొని వారి పుట్టిన రోజున అన్న దాన కార్యక్రమాలు చేయడం. ఈ కార్య క్రమాలకు కొంత మందిని ఆహ్వా నించడం వారీతో ఫోటోలు తీసుకోవటం. వాళ్ళ అందరి దృష్టిలో హీరో అనిపించు కోవడం తరువాత ఒక్కొక్కరితో పథకం ప్రకారం బిల్డింగ్ వర్క్ కూ మెటీరియల్ కావాలి 5రోజుల్లో ఇచ్చేస్తాను అని చెప్పడం ఒకరికి తెలి యకుండా ఇంకొకరితో అప్పులు చేయడం. అవి ఎవరైనా అడిగితే చంపుతా నరుకుతా అని బెదిరింపులకు పాల్పడడం నైజంగా మారింది. ఇటీవలి కాలంలో బిందునగర్ కి చెందిన వ్యక్తి పై దాడి చేశాడు. ఫిర్యాదు చేసినా కూడా స్టేషన్ కి వచ్చి వెళ్ళిపోయాడు. మళ్ళీ రానేలేదు. బాధితులకు భయ పెట్టడం. పోలీసులు స్టేషన్ కి రమ్మంటే టర్పెంటైల్ పోసు కోవడం ఏమి అయిన చేసుకొంట అని ఉరికేనా యాక్టింగ్ చేయటంలో పక్కా మోసగాడు.ఎవరైన ఎందుకు ఇలా చేస్తు న్నారు అని ప్రశ్నిస్తే వాళ్ళని రెస్టారెంట్ లో కూర్చో పెట్టి విందులు ఏర్పాటు చేస్తాడు ప్రజలు ఆరోపిస్తు న్నారు. ఈనెల 23న రాత్రి సమయంలో ఆ వ్యక్తి కాల్ చేసి ఒకరికి చంపేస్తా అని వార్నింగ్ ఇచ్చాడు. 24న పోలీ సులు లకు తెలియ జేస్తే ఇప్పటివరకు కనీసం ఫిర్యాదు కూడా తీసుకోలేదు. దీనికి సాక్ష్యం స్టేషన్ లోకి వెళ్లి ఎస్ఐ గారి దగ్గర సమస్య వివరి స్తున్న సమయంలో సీసీటీవీలో రికార్డింగ్ అయిన వీడియోస్ సాక్ష్యం అది స్టేషన్ లోనే ఉంది.అతను ఏమి చేసిన పట్టించు కోరు. అతని మోసా లకి చాలామంది బలైపోయినట్లు ఆరోపణలు కోకొల్లలు. వేరే వాళ్ళ పేర్లు మీదు గా బైక్ తీసుకోవటం వాటిని కుదువు పెట్ట డం వాటికి ఫైనాన్స్ లేదు అని చెప్పి డబ్బులు తీసుకోవ టం. ఫైనాన్స్ వాళ్లతో చేతులు కలిపి మళ్ళీ బాధితులకు ఫోన్లో మాట్లాడించడం మానసిక వేదనకు గురి చేయడం ఇతని ఫ్యాషన్. ఇంకో వ్యక్తి పై ఇంటికి టీవీ కూలర్స్ తీసుకొని ఉన్నతమైన వ్యక్తిలా కలరింగ్ ఇస్తూ, ప్లానింగ్ ప్రకారం డౌన్ పేమెంట్ కట్టి 2, 3 కాంతులు కట్టడం . ఆతరువాత ఒక్కసారే సాటిల్మెంట్ చేసేస్తా కనుకో అని చెప్పడం. నేలలు గడిచిపోయినా పట్టించుకోరు. ఎందు కు కట్టడం లేదు అని అడిగితే హిందూపురం చెందిన ప్రముఖ వ్యక్తి (వ్యాపారవేత్త) 22లక్షలు ఇవ్వాలి అని చెప్పుకోవడం. మద్యం మత్తులో అందరినీ బెదిరించడం ఈ మధ్య కాలంలో దాడులు చేయడానికి పన్నాగాల సైతం పన్నుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులకు తెలియ జేసిన అతని నటన చూసి కౌన్సిలింగ్ కూడా చేయకపోవడం ఏంటో అని బాధి తులు న్యాయం దొరకడం లేదు పోలీసులు పైన ఉన్న నమ్మకం రోజురోజుకి క్షీణిస్తూ ఉంది. సమా జంలో ప్రజలకు రక్షణ కల్పించడానికి ఏర్ప డిన విభాగం పోలీసు శాఖ. దేశానికి ఏదైన ఇతర దేశాల నుండి ప్రమాదం వచ్చినపు డు, దానిని ఎదుర్కోవడానికి దేశ సరిహద్దు ప్రాంతాల్లో సైన్యం ఏర్పాటుచే యబడి ఉంటుంది. ఎలాంటి దురాక్ర మణను అయినా తిప్పి కొట్టడం వీరి బాధ్యత. దేశ రక్షణకై శత్రువును చంపడం, తమ ప్రాణాల్ని త్యాగం చేయడం కూడ వీరి బాధ్యతల్లో భాగం.పరిగి మండ లంలో ప్రజలకు అంతర్గత రక్షణ కల్పించవలసిన బాధ్యత పోలీసులదే. అంతర్గత రక్షణ అనే పదానికి చాలా విశాలమైన అర్థం ఉంది. దొంగతనాలు పెరగకుండా నివా రించడం బలవం తుడు బలహీనుడి పై దాడి చేయకుండా కాపాడటం, గుండాలు రౌడీలను నియంత్రిం చడం హత్యలు, దోపిడీలు మొదలైన వాటిని నివారించడం, ఘరానా మోసగా ళ్లను అరికట్టడం నేరస్థులకు కోర్టుల్లో శిక్ష పడేటట్లు చేయడం ఇవన్నీ సరిగా నిర్వహించబడకపోతే సమాజంలో అభద్రతా భావం వస్తుంది. ఎవరిది లాఠి అయితే వారిదే రాజ్యం అనే పరిస్థితి ఏర్పడు తుంది. ప్రజలకు పోలీసు పై నమ్మకం సన్నగిల్లుతుంది. పెద్ద చేప చిన్న చేపను మింగినట్లు బలవం తుడు బలహీనుడిని ఇబ్బందులు పెడితే, సంఘంలో శాంతి భద్రతల పునాదులే పెకలింపబడతాయి.సమాజంలో వివిధరకాల జాతులు, భిన్న సంస్కృతులు, ఆచారవ్యవ హారాలు సహజీవనం సాగిస్తాయి. వాటన్నిటికీ రక్షకులు పోలీసు.

అదేవిధంగా సివిల్ పంచాయతీలు స్టేషన్లు చేయబడవు అనే బోర్డులు లేవు. సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం పౌరులకు కావాల్సిన సమాచారం ఏ విధంగా పొందాలి అనే సూచిక బోర్డు కూడా లేకపోవడం గమనార్హం.

## మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారోకో

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇనగలూరు గ్రామ ప్రధాన రహదారి సమీ పంలో గురువారం జరిగిన సంఘటనలో దినకూలి అనురాధ మృతి చెందింది. మృతురాలు చావుకు కారణమైన వారిని వెంటనే అరెస్ట్ చేసి, మృతురాలు కుటుం బాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు సంఘటన ప్రాంతంలోని కదిరి - హిందూపురం రహ దారిపై కుటుంబ సభ్యులు, బంధువులు శవంతో రాస్తారోకో నిర్వహించారు. తమకు న్యాయం జరిగే వరకు శవాన్ని కదలనీయమని ఆందోళన కు దిగారు. స్పందించిన. ఎస్సై మల్లికార్జున్ రెడ్డి మృతురాలి కుటుం బానికి న్యాయం జరిగేలా హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ టీసీ శ్రీనివాసులు, టిడిపి నాయకులు అంజినప్ప, సుధాకర, సోము, ప్రసాదు, తో పాటు కెవి రమణ, మహిళలు తది తరులు పాల్గొన్నారు.

## కక్ష రాజకీయాలు మానుకోండి

**– ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి**

**– పోసాని కృష్ణమురళి అక్రమ అరెస్టును ఖండించిన వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త టియన్ దీపిక**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పోసాని కృష్ణ మురళి అక్రమ అరెస్టును హిందూపురం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపిక తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తో అరాచకం కట్టలు తెంచుకుంటోందని, ఈ కూటమి ప్రభుత్వం నియంత పాలన చేస్తోందని, కక్షలతో వైసీపీ శ్రేణులను, కళాకారులను సైతం అక్రమ అరెస్టులు చేస్తున్నారని, రెడ్ బుక్ పాలన నడుస్తోందని, రాష్ట్రంలో పల్లెల్లో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను ఈ కూటమి ప్రభుత్వం వేధించడం, బాధించడమే ఒక పనిగా పెట్టుకుందని పోసానిపై పాత కక్షలను మనసులో పెట్టుకొని అక్రమ అరెస్టు చేశారని, రెడ్ బుక్ లో రాసుకున్నటువంటి రాష్ట్రంలో వైసీపీకి చెందిన వారిని ఒకరి తరువాత ఒకరిని ఎటువంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టులు చేసి జైల్లో పెట్టి, వారిని భయభ్రాంతులకు గురిచేసి వైసీపీ నాయకులను మానసికంగా ఎంతో ఇబ్బంది పెడుతున్న ఈ కూటమి ప్రభుత్వానికి రాబోవు రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని, రాష్ట్రంలో ప్రజలు అంతా గమనిస్తున్నారని, ఇలాంటి నీచమైన ధోరణిని మార్చుకొని, ఎన్నికల్లో చెప్పిన విధంగా ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అందించాలని అన్నారు. అధికారం ఏ ఒక్కరికి శాశ్వతం కాదని, కూటమి పెద్దలు దీన్ని గమనించుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

## పేరు మోసిన దొంగ భీమినేని అమర్నాథ్ నాయుడుకు 3 ఏళ్ల జైలు శిక్ష

**– 2021లో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన అప్పటి నల్లమాడ సిఐ ఇస్మాయిల్**



పుట్టపర్తి క్రైం, మేజర్ న్యూస్ : పేరు మోసిన దొంగ భీమినేని అమర్నాథ్ నాయుడుకు మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష ను విధిస్తూ పుట్టపర్తి జి ఎఫ్ సి ఎం కోర్టు తీర్పు ఇచ్చింది. పూర్తి వివరాలు ఇలా... పగటిపూట ఇళ్లలో తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేస్తున్న అంతర్ జిల్లా దొంగ భీమినేని అమర్నాథ్ నాయుడు ని 22.12.2021 తేదీన అప్పటి నల్లమడ సి.ఐ ఇస్మాయిల్ అరెస్టు చేసి అతని నుండి 650 గ్రాముల బంగారు ఆభరణాలను సీజ్ చేశారు. రిమాండ్ కు పంపారు. నల్లమడ పోలీస్ స్టేషన్ గ్రేవ్ కేసు నంబర్ 152/2021లో దర్యాప్తు అధికారైన సిఐ ఇస్మాయిల్ జిల్లాలో నల్లమడ పోలీస్ స్టేషన్ కేసుతోపాటు 14 దొంగతనం కేసు లను చేదించి ముద్దాయి అమర్నాథ్ నాయుడు ను కోర్టులో హాజరు పరచడమైనది. ఈ క్రమంలో సీఐ ఇస్మాయిల్ దర్యాప్తు చేసిన కేసులలో నల్లమడ పోలీస్ స్టేషన్ కేసు నంబరు 152/2021 మరియు 14/2020 లలో ముద్దాయికి ఒక్కో సంవత్సరం జైలు శిక్ష కదిరి కోర్టు వారు విధించి ఉన్నారు. గత నవంబర్లో కొత్తచెరువు పోలీస్ స్టేషన్ దొంగతనం కేసు నందు 85/2019, సీఐ ఇస్మాయిల్ సాక్షాధారాలు పుట్టపర్తి కోర్టు వారికి తన దర్యాప్తులో సేకరించిన ఆధారాలను సాక్షాలను కోర్టు వారికి సమర్పించినందున సదరు సాక్షాదారాలను పరిగణలో తీసుకొని ముద్దాయి అమర్నాథ్ నాయుడుకు మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష విధించడమైనది. ముద్దాయిపై నేరం నిరూపణ అయ్యేవిధంగా పోలీస్ వారి తరఫున ఏపిపి లు నగేష్, బాబు రాజేంద్రప్రసాద్, ముద్దాయికి జైలు శిక్ష విధించడంలో మరియు భాదితులకు న్యాయం జరిగే విధంగా దర్యాప్తు చేపట్టిన ఇస్మాయిల్ ఇన్స్పెక్టర్ ని, కోర్ట్ కానిస్టేబుల్ లు కృష్ణమాచారి, చంద్ర నాయక్ లను ఉన్నతాధికారులు ప్రశంసించారు.

## మతసామరస్యాన్ని చాటిన ముస్లింలు

**– పెద్దమ్మ పరుషలో మజ్జిగ పంపిణీ చేసిన ముస్లింలు**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రస్తుత సమాజంలో నానాటికి తగ్గిపోతున్న మతసామరస్యాన్ని పెంపొందించడానికి, సమాజానికి ఆదర్శం గా నిలిచేలా ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు భక్తులకు మజ్జిగ పంపిణీ చేసి తమ పలువురకు స్ఫూర్తిగా నిలుస్తూ దాతృత్వాన్ని, చాటుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షులు కలందర్ మాట్లాడుతూ, పవి త్రమైన ఖురాన్, భగవద్గీత, బైబిల్ లో ఒకో మతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అందులోని సారాంశం ఒకటేనని, ఆర్తులకు, అభాగ్యులకు, పేద లకు సాయం అందిం చిన, సేవ చేసిన భగవంతునికి సేవ చేసినట్లే అని చాటు తున్నాయన్నారు. ఏ మతము హింసను, వైరాన్ని ప్రోత్సాహిం చవు అన్నారు. అన్ని మతాలు ఒకటేనని అందరూ సమానమని తెలుపుతున్నాయి అన్నారు. భారతదేశం అనాదిగా వివిధ వర్గాలు, మతాలకు నిలయంగా నిలిచిం దన్నారు. ప్రస్తుతం లౌకిక దేశంగా కొనసాగుతోంది అని, తరతరాలుగా హిందూ ముస్లింలు సోదర భావంతో జీవిస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. భగవంతుని దర్శనానికి వచ్చిన భక్తుల దాహార్తి తీర్చడం తమకు సంతోషం కలిగిస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో హైదర్ వలీ, రియాజ్ భాష, షరీఫ్, ముబారక్, సోహైల్, షాకీర్, బాబా ఫక్రుద్దీన్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అనంతపురం ఒన్‌టౌన్, ఫోర్త్ టౌన్, బెళుగుప్ప పోలీస్ స్టేషన్ల పరిధిలో సైబర్ మోసాలపై అవగాహన





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సైబర్ సురక్ష (మన భద్రత– మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా గురువారం అనంతపురం ఒన్ టౌన్, ఫోర్త్ టౌన్, బెళుగుప్ప పోలీస్ స్టేషన్ల పరిధిల్లో ఆయా పోలీసులు ప్రజల్లో సైబర్ మోసాలపై అవగాహన చేపట్టారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిల్లోని గ్రామాలు, పాఠశాలల్లో సైబర్ మోసాల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. డిజిటల్ వాహనాల ద్వారా సైబర్ నేరాలు నిరోధించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన చేశారు. నిరక్షరాస్యుల్లో సైతం అర్థమయ్యేలా డిజిటల్ వాహనాల ద్వారా వీడియోలు చూయించారు. ముఖ్యంగా ... డిజిటల్ అరెస్టు/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / క్రిప్టో/ స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్/ ... పార్ట్ టైం జాబ్ / టాస్క్ /జాబ్ ఫ్రాడ్ ... APK/ లింక్ / మెసేజీ ఫ్రాడ్... , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయించి వివరిస్తున్నారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయి... సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు.

# సంస్కారం లేని విద్య వ్యర్ధం..

### –క్రమశిక్షణతో ఉంటేనే విద్యా బోధన లేదంటే టీసీ ఇచ్చి ఇంటికే పంపిస్తాం..
### – వచ్చే విద్యా సంవత్సరం నుంచి కార్యచరణ చేపడతాం
### –ఎంఈఓల సమావేశంలో మున్సిపల్ జెసి ప్రభాకర్ రెడ్డి వెల్లడి

తాడిపత్రి మేజర్ న్యూస్: సంస్కారం లేని విద్య వ్యర్ధమని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో మండల విద్యాధికారులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో బోధన చేయు సమయంలో విద్యార్థుల్లో ఉన్న స్పందనను మండల విద్యాధికారులు ఆయనకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను పాఠశాలకు పంపే తల్లిదండ్రులు బాధ ్యతాయుతమైన, సంస్కారవంతమైన పద్ధతులు నేర్పించాలని అన్నారు. పిల్లలను స్కూలుకు పంపినంత మాత్రాన మొత్తం ఉపాధ్యాయులను బాధ్యులు చేయడం సరికాదన్నారు. పిల్లల పద్ధతులు, వారి ఎదుగుదల తల్లిదండ్రులే ముఖ్య బాధ్యత వహించాలి అన్నారు. సంస్కారవంతమైన విద్య ఉంటేనే ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదన్నారు. కావున వచ్చే విద్యా సంవత్సరం నుండి క్రమశిక్షణతో ఉంటేనే పిల్లలకు విద్యను బోధించడానికి అవకాశం ఉంటుందన్నారు. లేదంటే వారి పిల్లలకు



టీ.సి ఇచ్చి ఇంటికి పంపడం జరుగుతుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠశాలల నందు సంబంధిత కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు. దయచేసి తల్లిదండ్రులు గమనించి పిల్లలపై శ్రద్ధ వహించి బాధ్యతలు తీసుకోవాలని కోరారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సమన్వయ కమిటీ సమావేశం

కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలో వెలసిన శ్రీమద్ ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 9 నుంచి 20వ తేదీ వరకు 15 రోజులు పాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల విజయవంతం పై నేడు స్వామివారి ఆలయంలో ఉదయం 11 గంటలకు సమన్వయ కమిటీ సమావేశం నిర్వహి స్తున్నట్లు ఆలయ ఈవో వెండి దండి శ్రీనివాసరెడ్డి తెలి పారు. కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితు లుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహిం చడం జరుగుతుందని కదిరి ఆర్డీవో ఎన్ఎస్ఎస్ శర్మ వివరించారు. సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ఉభయ దారులు, భక్తులు హాజరుకా వాలని కోరారు.

## కౌన్సిలర్ రహమత్‌బీకి ఘన సన్మానం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డు మోడల్ కాలనీలో వెలసిన శ్రీ జలకంఠేశ్వర గంగమ్మ దేవాలయంలో భక్తాదులు విశేషంగా పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం 12 వ వార్డు కౌన్సిలర్ రహమత్ బి ని ఆలయ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, భక్తాదులు పాల్గొన్నారు.

## బండలాగుడు ఎడ్ల పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ జెసి



తాడిపత్రి మేజర్ న్యూస్:తాడిపత్రి మండల పరిధిలోని తిమ్మేపల్లి గ్రామంలో బండలాగుడు ఎడ్ల పోటీలను మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ముందుగా ఆయనకు గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రతి ఒక్కరు కార్యక్రమం వీక్షించేలా విజయవంతం చేయాలని గ్రామ పెద్దలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జెసి అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబాభవాని దేవాలయంలో పార్వతీ పరమేశ్వరుని కళ్యాణం...

### – కళ్యాణంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జెసి

తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని అంబాభవాని నగర్ లో ఉన్న శ్రీ అంబాభవని దేవాలయాన్ని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి గురువారం సందర్శించారు.ఆలయ స్వకుల సాలి సమాజ సభ్యులు ఘనంగా ఆహ్వానం పలికారు. అనంతరం దేవాలయంలో జరుగుతున్నటువంటి శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణానికి ముఖ్యఅతిథిగా హాజరై కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం అర్చకులు జేసీ వేదమంత్రాలతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రవీంద్ర రెడ్డి, స్వకుల సాలి సమాజం సభ్యులు మహిళా మండలి వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

